# అహ్మదీ అహ్మదియేతరుని లో గల భేదమేమిటి?

:ఉపన్యాసము:

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్
మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం

# అహ్మదీ అహ్మదియేతరునిలో గల భేదమేమిటి?

**:ఉపన్యాసము:**

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ
మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం
వార్షిక సభ (జల్సా సాలానా) సందర్భమున
దివి: 27 డిసంబర్ 1905

**:అనువాదము:**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

**:ముద్రణ:**

నజారత్ నష్రో ఇషాఅత్
సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

# احمدی اور غیر احمدی میں کیا فرق ہے؟

Ahmadi aur Ghair Ahmadi me kya farq hai?

By

Hazrat Mirza Ghulam Ahmad

the Promised Messiah and Mahdi alaihissalam

Urdu

Telugu Translation

Ahmadi ahmadietaruni lo ga bhedamemiti?

By

Hafiz Syed Rasool Niyaz


First Edition : 2021

Copies : 500

Printed at : Fazl-e-Umar Printing Press Qadian

Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516


ఇతర వివరాలకు సంప్రదించగలరు

www.alislam.org

www.ahmadiyyamuslimjamaat.in

Toll Free No: 1800-103-2131

# తొలి పలుకులు

హ్రజత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము నిర్ణీత కాలములో అల్లాహ్ తఆలా హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదయినీ అలైహిస్సలాంను మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌గా అవతరింపజేశాడు. తద్వారా అహ్మదియ్యా జమాఅత్ ఏర్పడినది. ఏదో ఒక సాధారణ విషయము కొరకు కాక అల్లాహ్ తఆలా ఈ కాలపు ప్రత్యేక అవసరాల నిమిత్తం ఈ జమాఅత్‌ను స్థాపించాడు. ఈ జమాఅత్‌లో చేరినవారిని అహ్మదీయులుగా పిలుస్తారు. హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో అహ్మద్ అను నామము ప్రసాదించెను. (అస్సఫ్-61:7) అహ్మదీయులకు, అహ్మదియేతరులకు మధ్య కేవలం మసీహ్ మరణము, జీవితము గురించి మాత్రమే విభేదమున్నదని భావించుట సరికాదు. అందుకే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఉపన్యాసములో వివిధ విషయములను ప్రసంగించి అహ్మదియ్యా జమాఅత్ ప్రాముఖ్యతను వివరించారు.

ఇస్రాయీల్ సంతతి కొరకు ప్రవక్తగా అవతరించిన మసీహ్ అలైహిస్సలాం ఇతర ప్రవక్తల వలె మృతి చెందారని ఈ పుస్తకములో తెలుపుతూనే మరికొన్ని విషయములను వారు (అ) స్పష్టము చేశారు. ఉదా॥ హ్రజత్ ఈసా అలైహిస్సలాం, వారి పవిత్ర తల్లి మరియమ్మ తప్ప మరెవ్వరు షైతాన్ స్పర్శతో తప్పించుకోలేదనే విషయము సరికాదని, హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మి'రాజ్

గురించి తలెత్తిన అపోహలను తొలగించారు. పవిత్ర ఖుర్‌ఆన్ కంటే అధిక ప్రాధాన్యత హదీస్‌కు ఇవ్వకూడదని కూడ సంక్షిప్తంగా సూచించారు.

కావున ప్రపంచవ్యాప్తముగా శాంతి స్థాపన కొరకు, ఇస్లాం నిజమైన బోధనలను ప్రజలకు తెలియపర్చుటకు, ముస్లిములలో ఏర్పడిన విభేదాలను తొలగించుటకు, ముస్లిములలో తెలెత్తిన దురాచారములను దూరము చేయుటకు ఈ పుస్తక పఠన చాలా ఉపయోగపడును.

హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదము తో ఈ పుస్తకమును తెలుగు భాషలో ప్రచురిస్తున్నాము. గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ ఇంచార్జి తెలుగు డెస్క్ దీనిని తెలుగులో అనువదించగా గౌ॥ ముహమ్మద్ మస్తాన్ ముఅల్లిమ్ జమాఅత్ కొండూరు, గౌ॥ ముహమ్మద్ లతీఫ్ షరీఫ్ కొండూరు గారలు ప్రూఫ్ రీడింగ్ చేశారు. అల్లాహ్ తఆలా వీరందరికి చక్కటి ప్రతిఫలము నొసంగుగాక!

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*
*నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్*

# హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం

## (రచయిత పరిచయం)

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం 1835వ సంవత్సరంలో భారత దేశములోని ఒక చిన్న పట్టణము ఖాదియాన్‌లో జన్మించారు. బాల్యము నుండే వారు దైవారాధన, దుఆలు (ప్రార్థనలు), పవిత్ర ఖుర్‌ఆన్‌తో పాటు ఇతర గ్రంథముల పఠనములో నిమగ్నమై వుండేవారు. అప్పుడు నలు వైపుల నుండి ఇస్లాంపై దాడులు జరుగుతున్నందున దాని దయనీయ స్థితిని చూసి తీవ్ర కలతకు గురయ్యేవారు. ఇస్లాం రక్షణతో పాటు దాని బోధనలను స్వచ్ఛమైన రీతిలో ప్రపంచములో వ్యాపింపజేయుటకు వారు (అ) సుమారు 90 కంటే అధిక పుస్తకములను రచించారు. వేల సంఖ్య ఉత్తరములు వ్రాశారు. అనేక ధార్మిక సంభాషణలు, చర్చలు జరిపారు. మానవులకు సృష్టికర్తతో సంబంధమేర్పరచ గల ధర్మము ఇస్లామ్ మాత్రమే అని, ఇస్లాంను అనుసరించి మానవుడు ప్రవర్తనల పరంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరవచ్చునని వారు తెలిపారు.

చిన్నతనము నుండే వారు సత్య, దివ్య స్వప్నములతో పాటు దైవ సంభాషణలతో సత్కరించబడిరి. 1889వ సంవత్సరంలో అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు బైఅత్ ప్రతిజ్ఞ పరంపరను ప్రారంభించి ఒక పవిత్ర సంస్థకు పునాది వేశారు. దైవ సంభాషణలలో క్రమంగా ప్రగతి

సంభవించెను. కావున ప్రపంచమంతటా వివిధ నామములతో గుర్తింపు పొందిన ప్రపంచ సంస్కర్త వాగ్దత్త తానేనని అల్లాహ్ తఆలా ఆదేశముతో ప్రకటించుకొనిరి. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము అవతరించవలసిన మసీహ్, మహ్దీ తానేనని కూడ వారు ప్రకటించారు. ఇప్పుడు అహ్మదియ్య సంస్థ ప్రపంచ పటములోని 210 కంటే ఎక్కువ దేశములలో స్థిరంగా ఏర్పడినది.

1908వ సంవత్సరములో వారు పరమపదించిన తర్వాత పవిత్ర ఖుర్ఆన్, ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము వారి (అ) అవతరణ లక్ష్యమును పూర్తి చేయుటకు ఖిలాఫత్ (ఉత్తరాధికాధిత్వ) వ్యవస్థ ప్రారంభమయ్యెను. ప్రస్తుతం వారి (అ) ఐదవ ఖలీఫాగా, అహ్మదియ్య జమాఅత్ (సంస్థ) వర్తమాన ఇమామ్ (అంతర్జాతీయ అధినేత)గా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా విధులు నిర్వహిస్తున్నారు.

# పుస్తక పరిచయం

1905 డిసంబర్ 27న జుహ్ర్, అస్ర్ నమాజుల అనంతరం మస్జిద్ అఖ్సాలో దైవ సంకేతమైన గౌరవనీయ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రసంగించిన ఉపన్యాసమిది.

మదర్స తాలీముల్ ఇస్లాం (పాఠశాల) సంస్కరణ సమస్యపై సమాలోచనలు చేయు ఉద్ధేశముతో 1905 డిసంబర్ 26న ఉదయం నూతన సత్రములోని పెద్ద హాలులో ఒక సమావేశము నిర్వహించబడెను. ఇందులో చాలా సోదలరులు వివిధ కోణములలో ఉపన్యాసములు చేశారు. .... ఈ ఉపన్యాసకులలోని ఒక ఉపన్యాసకుడు ప్రసంగిస్తూ ఇట్లనెను. "నాకు తెలిసినంత వరకు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సంస్థకు ఇతర ముస్లిములకు గల భేదమేమనగా మరియమ్మ కుమారుడు సజీవంగా ఆకాశమునకు వెళ్లారని వారు విశ్వసిస్తారు. కాని వారు (మరియమ్మ కుమారుడు) మృతి చెందారని మనము నమ్ముతాము. ఇది తప్ప మనకు వారికి గల సూత్రపాయంగా వివాదాస్పద మరో క్రొత్త అంశము లేనే లేదు." దీని వలన సంస్థ అవతరణ ఉద్ధేశము పూర్తిగా స్పష్టము కాక ఈ అంశము సందేహాస్పదము, బలహీనంగా భావించబడు తుండెను. కావున వారు (అ) దీనిని తప్పక సరిదిద్ద వలసి వుండెను. అప్పుడు సరిపడు సమయము లేనందున డిసంబర్ 27న జుహ్ర్, అస్ర్

నమాజుల తర్వాత తన అవతరణ అసలు ఉద్దేశమును తెలుపుచు ప్రసంగించుటకు వారు సముచితంగా భావించారు. వారి ఆరోగ్యము కూడ అప్పుడు కొంత మంచిగా లేకుండెను. అయినను అల్లాహ్ తఆలా కృపానుసారము మాత్రమే వారు ఈ క్రింది ఉపన్యాసము చేశారు.

*సయ్యద్ అబ్దుల్ హై*

# సూచన

ఈ ఉపన్యాసము అల్ హకమ్ పత్రిక దివి: 1906 ఫిబ్రవరి 17 నుండి 1906 జూన్ 17 సంచికలలో నుండి సేకరించి ప్రచురించ బడినది. కొన్ని చోట్ల 1906 జనవరి 26 నుండి ఫిబ్రవరి 26 సంచికలలో నుండి కొన్ని ఫుట్‌నోట్స్ చేర్చబడినవి.

(ప్రచురణకర్త)

# మసీహ్ మౌవూద్ అవతరణ మరియు సంస్థ స్థాపన ఉద్దేశము

1905 డిసంబర్ 27న జుహ్ర్, అస్ర్ నమాజుల అనంతరం మస్జిద్ అఖ్సాలో దైవ సంకేతమైన గౌరవనీయ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రసంగించిన ఉపన్యాసమిది.

మదర్స తాలీముల్ ఇస్లాం (పాఠశాల) సంస్కరణ సమస్యపై సమాలోచనలు చేయు ఉద్ధేశముతో 1905 డిసంబర్ 26న ఉదయం నూతన సత్రములోని పెద్ద హాలులో ఒక సమావేశము నిర్వహించబడెను. ఇందులో చాలా సోదరులు వివిధ కోణములలో ఉపన్యాసములు చేశారు. .......... ఈ ఉపన్యాసకులలోని ఒక ఉపన్యాసకుడు ప్రసంగిస్తూ ఇట్లనెను. "నాకు తెలిసినంత వరకు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సంస్థకు ఇతర ముస్లిములకు గల భేదమేమనగా మరియమ్మ కుమారుడు సజీవంగా ఆకాశమునకు వెళ్ళారని వారు విశ్వసిస్తారు. కాని వారు (మరియమ్మ కుమారుడు) మృతి చెందారని మనము నమ్ముతాము. ఇది తప్ప మనకు వారికి గల సూత్రపాయంగా

వివాదాస్పద మరో క్రొత్త అంశము లేనే లేదు.” దీని వలన సంస్థ అవతరణ ఉద్ధేశము పూర్తిగా స్పష్టము కాక ఈ అంశము సందేహాస్పదము, బలహీనంగా భావించబడుతుండెను. కావున వారు అలైహిస్సలాం దీనిని తప్పక సరిదిద్ద వలసి వుండెను. అప్పుడు సరిపడు సమయము లేనందున డిసంబర్ 27న జుహ్ర్, అస్ర్ నమాజుల తర్వాత తన అవతరణ అసలు ఉద్ధేశమును తెలుపుతు ప్రసంగించుటకు వారు సముచితంగా భావించారు. వారి ఆరోగ్యము కూడ అప్పుడు కొంత మంచిగా లేకుండెను. అయినను అల్లాహ్ తఆలా కృపానుసారము మాత్రమే వారు ఈ క్రింది ఉపన్యాసము చేశారు.

(సంపాదకులు)

ఇట్లు ప్రసంగించారు.

విచారము! ఇప్పుడు నా ఆరోగ్యము కొంత మంచిగా లేనందున ఎక్కువ మాట్లాడలేను. కాని ఒక అనివార్య విషయము వలన తప్పక కొన్ని విషయములను ప్రస్తావించవలెనని భావిస్తున్నాను. మనకు మన వ్యతిరేకులైన ముస్లిముల మధ్య మసీహ్ అలైహిస్సలాం జీవిత, మరణము తప్ప మరెటువంటి భేదము లేదని నిన్న ఒకరు ప్రసంగించినట్లు నేను విన్నాను. సాధారణంగా మన వ్యతిరేకులు కూడ సత్యముపైనే వున్నారు. అనగా నమాజ్, ఉపవాసము, ఇతర ముస్లిముల కర్మలు అన్నియు వారు ఆచరిస్తున్నారు. కేవలం హజ్రత్ ఈసా అలైహిస్సలాం మృత్యువు గురించి వారొక పొరపాటుకు పాల్పడినందున దానిని సవరించుటకు అల్లాహ్ తఆలా ఈ సంస్థను స్థాపించెను. కనుక ఈ విషయము భావ్యము కాదని గుర్తుంచు కోవలెను. ఈ తప్పుడు విషయము ముస్లిములలో చాలా ఘోరంగా వ్యాపించినది. ఈ తప్పును సరిదిద్దుటకే నేను వచ్చానని, సవరించదగిన మరెలాంటి పొరపాటు ముస్లిములలో లేకుండెనని, వారు సత్పథము పైనే నడుస్తున్నారని ఎవరైనా భావిస్తే అది పొరపాటగును. నా దృష్టిలో మసీహ్ జీవిత, మరణ సమస్య అల్లాహ్ తఆలా ఇంత పెద్ద సంస్థను ఏర్పాటు చేయుట లేదా ఒక ప్రత్యేక వ్యక్తిని ప్రపంచములో పంపవలసిన అవసరమున్నంత పెద్ద విషయమేమి కాదు. అల్లాహ్ తఆలా అతనిని చాలా గొప్ప వైభవముతో పంపెను. అనగా ప్రపంచములో అంధకారము వ్యాపించినది. భూమి శాపమునకు గురైనది. హజ్రత్ ఈసా అలైహిస్సలాం మృత్యువు అనే తప్పు నేడు పుట్టలేదు. వాస్తవానికి ఈ తప్పు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత కొద్ది

కాలములోనే ఏర్పడినది. ప్రముఖులు, దైవ మిత్రులు, సత్యవంతులు, దైవ సమీపులు కూడ వస్తు వుండిరి. అయినను ప్రజలు ఈ తప్పులో బంధించబడి వుండిరి. ఈ తప్పును మాత్రమే సరి దిద్దాలనే ఉద్దేశమున్నచో అల్లాహ్ తఆలా ఆనాడే దీనిని సరిదిద్దేవాడు. కాని చేయలేదు. ఇలా ఈ తప్పు కొనసాగింది. అనంతరం మన కాలము వచ్చినది. ఇప్పుడు కూడ కేవలం ఈ విషయము మాత్రమే ఉద్దేశమై వున్నచో అల్లాహ్ తఆలా ఈ సంస్థను స్థాపించేవాడు కాదు. ఎందుకనగా మసీహ్ మరణమును ఇంతకు ముందు కూడ కొందరు అంగీకరించారు. అల్లాహ్ తఆలా తెలిపిన ప్రముఖులు ఇదే విషయమును నమ్ముతు వచ్చారు. కాని అల్లాహ్ తఆలా ఈ సంస్థను స్థాపించు ఉద్దేశము మరొకటి వున్నది. నిజంగానే మసీహ్ జీవితము గురించి గల పొరపాటును దూరము చేయుట కూడ ఈ సంస్థ స్థాపన ఉద్దేశములలోని ఒక ముఖ్య ఉద్దేశము. కాని ఈ విషయము కొరకు మాత్రమే అల్లాహ్ తఆలా నన్ను నిలబెట్టలేదు. ఇంకా అనేక విషయములు ఏర్పడినవి. వాటిని సవరించుటకు అల్లాహ్ తఆలా ఈ సంస్థను స్థాపించి, ఒక అవతారుణ్ని పంపనిచో ఈ ప్రపంచము నాశనమైపోయేది. ఇస్లాం నామరూపాల్లేకుండా పోయేది. కావున ఇదే ఉద్దేశమును మనము మరొక రీతిలో మా అవతరణ ఉద్దేశమేమిటి? అని అనవచ్చును.

ఈసా మరణము, ఇస్లాం జీవితము ఈ రెండు ఉద్దేశములు పరస్పరం చాలా వరకు గట్టి సంబంధము కలిగి వున్నాయి. మసీహ్ మరణ సమస్య ఈ కాలములో ఇస్లాం జీవితము కొరకు చాలా ముఖ్యమై పోయినది. ఎందుకనగా మసీహ్ బ్రతికి వున్నాడనే విషయము వలన ఏర్పడిన పీడనము చాలా పెరిగి పోయినది. మసీహ్ బ్రతికి వున్నాడనే విషయమును నిరూపించుటకు వారిని

ఆకాశమునకు లేపుకొని పోవు శక్తి అల్లాహ్‌కు లేదా? అని వాదించుట అల్లాహ్ తఆలా శక్తియుక్తుల గురించి అవగాహన రాహిత్యమునకు సూచిక. اَنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَىۡءٍ قَدِيۡرٌ (అల్ బఖరహ్- 2:107) నిశ్చయముగా (తాను చేయగలిగిన) దాని నంతటిని చేయగల శక్తిమంతుడు అల్లాహ్ అనే విషయమును మేము అందరి కంటే విశ్వసిస్తాము, నమ్ముతాము. తాను కోరినదంతయు అతడు చేయగలడని మేము నమ్ముతాము. అతని సంపూర్ణ గుణములకు విరుద్ధముగా వున్న విషయములను అతడు చేయడు. అతని ధర్మమునకు వ్యతిరేకమైన విషయములకు అతడు శత్రువు. హజ్రత్ ఈసా జీవితము ఆరంభములో ఒక తప్పిదముగా మాత్రమే వుండెను. కాని నేడు ఈ తప్పిదము ఒక అనకొండగా మారి, ఇస్లాంను మ్రింగదలచినది. ఆరంభ కాలములో ఈ తప్పిదము వలన ఎలాంటి నష్టము వాటిల్లే అవకాశము లేకుండెను. అది ఒక పొరపాటుగానే వుండెను. కాని క్రైస్తవము ప్రబలినప్పుడు వారు మసీహ్ జీవితమును వారి దైవత్వమును ఒక అద్భుతమైన నిదర్శనముగా పేర్కొన్నారు. కనుక ఇది భయంకరమైన విషయము గా మారినది. మసీహ్ దేవుడు కానిచో అతడు సింహాసనమును ఎలా అధీష్టించాడని వారు పదే పదే చాలా గట్టిగా వాదించిరి. మానవుడై ఎవరైనా సజీవముగా ఆకాశమునకు చేరుకోగలిగినచో ఆదమ్ నుండి మరొకరు ఆకాశమునకు ఎందుకు చేరుకోలేదు? వారు ఈ రకమైన నిదర్శనములను ప్రవేశపెట్టి హజ్రత్ ఈసా అలైహిస్సలాంను దేవునిగా మార్చదలచిరి. అలాగే వారి చేసిరి కూడ. ఇలా ప్రపంచములోని అనేకులను వీరు మార్గభ్రష్టులుగా మార్చారు. సుమారు 30 లక్షల కంటే అధిక ముస్లిములు ఈ తప్పును సరియైన విశ్వాసముగా భావించినందున ఈ మోసమునకు

బలై పోయారని చెప్పుకుంటారు. ఈ విషయము సరియైనచో క్రైస్తవులు చెప్పుకుంటున్నట్లు వాస్తవానికి హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఆకాశమునకు బ్రతికి వుండగానే చేరుకున్నచో ముస్లిములు తమ తప్పిదము, అజ్ఞానము వలన వారికి సహకరిస్తున్నారు. ఇటులైనచో ఇది ముస్లిములకు ఒక శోకసంద్రమైన దినమగును. అల్లాహ్ తఆలా ఉనికి పట్ల ప్రపంచ వాసులకు విశ్వాసము, నమ్మకము కలుగుటకు, అతని దైవ ఏకత్వము వ్యాపించుటకు ఇస్లాం ప్రపంచములో అవతరించినది. అదెటువంటి ధర్మమనగా అందులో ఎలాంటి బలహీనత ఏర్పడలేదు. అది అల్లాహ్ తఆలాను సాటి లేని ఏకైక దేవునిగా బోధించును. మరొకరిలో ఇటువంటి ప్రాముఖ్యత అంగీకరించినచో అతని వైభవమునకు విరుద్ధమగును. ఇది ఇస్లాంకు అనుగుణమైనది కాదు. కాని క్రైస్తవులు ఈ విశిష్టతను మసీహ్‌కి అంటగట్టి ప్రపంచమును దుర్మార్గములో పడవేసిరి. ముస్లిములు అనాలోచితంగా ఈ విషయములో వారికి వత్తాసు పలికినారు. దీని వలన ఇస్లాంకు కలిగిన నష్టమును పట్టించుకోలేదు.

మసీహ్‌ని ప్రాణాలతో ఆకాశమునకు తీసుకెళ్లే శక్తి అల్లాహ్ తఆలాకు లేదా ? అని వాదించే వారి మాటలతో ఎప్పటికి మోసపో కూడదు. నిస్సందేహంగా అతనికి శక్తి గలదు. కాని అన్యారాధనకు మూలమై అల్లాహ్ తఆలాకు మరొకరిని సమానులుగా చేయుటను అతనెన్నడు ఇష్టపడడు. ఒక వ్యక్తికి కొన్ని ప్రత్యేక విశిష్టతలను అంటగట్టుట అన్యారాధనకు కేంద్రమగుట విధితమే. కావున మానవులందరి కంటే భిన్నముగా వారిప్పటి వరకు బ్రతికి వున్నారని, మానవ అవసరాలకు అతీతుడనే విశిష్టతను అంగీకరించుట వలన వారిని దేవునిగా కీర్తించే అవకాశము క్రైస్తవులకు కలిగించినట్లు

అయినది. ఇటువంటి ప్రత్యేకత ఇప్పటి వరకు మరెవరికైనా లభించినదా? అని ఒక క్రైస్తవుడు ముస్లిములను ప్రశ్నించినచో వారి వద్ద ఎలాంటి సమాధానము లేదు. ఎందుకనగా సందేశహరు లందరు (అల్లాహ్ వారిని కరుణించుగాక!) మృతి చెందారని వారు నమ్ముతారు. కాని ఇందుకు భిన్నంగా ముస్లిముల వాక్యముల ప్రకారము మసీహ్ మరణము నిరూపించబడలేదు. తవఫ్ఫి అను పదమునకు సజీవంగా ఆకాశమునకు లేపబడినారని అర్థము చెప్పుకుంటారు. అందుకే فَلَمَّا تَوَفَّيْتَنِي (అల్ మాయిదహ్-5:118) అనగా నువ్వు నన్ను సజీవంగా ఆకాశమునకు లేపినావని అర్థము చేయవలసి వచ్చును. అతను మృతి చెందునని మరే సూక్తి సైతం నిరూపించదు. కావున వారి అంతము ఎలా అగునో చెప్పండి? అల్లాహ్ తఆలా ఈ ప్రజలకు సన్మార్గము ప్రసాదించు గాక! వారు తమ తప్పిదమును అర్థము చేసుకొందురు గాక! ముస్లిములు అనబడి ఈ విశ్వాస బలహీనత, దుష్టత్వము తెలిసిపోయినను దానిని విడిచి పెట్టని వారు ఇస్లాం శత్రువులు, ఇస్లాం పట్ల సంకలో సర్పముల వలె వున్నారని నేను నిజంగానే చెప్తున్నాను.

గుర్తుంచుకోండి! అల్లాహ్ తఆలా పదే పదే మసీహ్ మరణమును పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావిస్తున్నాడు, వారు ఇతర సందేశహరులు, మానవుల వలె మృతి చెందారని నిరూపిస్తున్నాడు. ఇతర సందేశహరులు, మానవులలో లేని ఎటువంటి విషయము వారిలో లేకుండెను. నిశ్చయముగా తవఫ్ఫి అను పదము మరణము అనే అర్థమునే ఇచ్చును. తవఫ్ఫి అను పదము శరీరముతో సహా ఆకాశమునకు లేపబడుట అను అర్థము ఇచ్చునని ఏ నిఘంటువుతో ఋజువు కాలేదు. నిఘంటువుల విశాలతలోనే భాష విశిష్టత దాగి వున్నది. ప్రపంచములోని ఏ నిఘంటువు కూడ ఒకరికి ఉపయోగ

పడి మరొకరికి ఉపయోగపడకుంగా వుండదు. కాని ఈ విశిష్టత అల్లాహ్ తఆలాకు మాత్రమే ప్రత్యేకం. ఎందుకనగా అతడు సాటిలేని దేవుడు. హజ్రత్ ఈసా కొరకు ఈ పదము ఉపయోగ పడినప్పుడు దాని అర్థము శరీరముతో సహా ఆకాశమునకు లేపబడుట, మరొకరికి వచ్చినప్పుడు దాని అర్థము మరణమని తెలుపు ఏదైనా నిఘంటువును ప్రవేశ పెట్టండి. చూపలేనిచో, లేకున్నచో ఇది అన్యారాధనకు చెలిమ అని అల్లాహ్ తఆలాతో భయపడండి. ఈ తప్పిదము వల్లనే ముస్లిములు క్రైస్తవుల ఋణగ్రహీతులుగా నిలుస్తున్నారు. మీరు మసీహ్‌ని సజీవముగా ఆకాశమున వున్నట్లు నమ్ముతున్నారు, అతను అధికారి రూపంలో అవతరించునని కూడ నమ్ముతున్నారు, అతను మరణించునని ఇప్పటి వరకు ఋజువు కానందున అతని దైవత్వములో ఇంకా మిగిలిన అనుమానమేమిటి? అని క్రైస్తవులు ప్రశ్నిస్తున్నారు. క్రైస్తవులు ప్రశ్నించినప్పుడు వారికి సమాధానము ఇవ్వలేక పోవడం చాలా ఇబ్బందికర విషయము కాదా?

సారాంశమేమనగా ఈ తప్పిదపు ప్రభావము ఎంతో పెరిగి పోయినది. మసీహ్ మరణ సమస్య వాస్తవానికి ఒక మహా గొప్ప అవతారుని రాక అవసరమున్నంత పెద్ద విషయము ఏమాత్రం కాదు. కాని ముస్లిముల పరిస్థితి చాలా దిగజారి పోయినట్లు నేను చూస్తున్నాను. పవిత్ర ఖుర్ఆన్‌ను గ్రహించడమును వారు వదిలి పెట్టారు. తద్వారా వారి ఆచరణ స్థితి క్షీణించి పోయింది. వారి ఆచరణ స్థితి మంచిగున్నచో, వారు పవిత్ర ఖుర్ఆన్, దాని అర్థముల వైపు దృష్టి సారించినచో వారిటువంటి భావము ఎన్నడు చెప్పేవారు కాదు. అందుకే వారు ఇటువంటి అర్థమును తమ వద్ద నుండి కల్పించుకున్నారు. తవఫ్ఫి అనే పదము ఏదో అరుదైన పదము

కాదు, కొత్తది అంతకన్నా కాదు. అరబ్బి నిఘంటువులన్నిటిలో ఎవరైనా సరే దీని అర్థము మృతి అనే వ్రాశారు. అలాంటప్పుడు శరీరముతో సహా ఆకాశమునకు లేపబడుట అనే అర్థము వారు స్వయంగా ఎందుకు చేసుకున్నారు. ఈ పదమునకు అర్థము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు సైతం ఇలాగే చేసినచో మాకు బాధ కలిగేది కాదు. ఎందుకనగా ఇదే పదము పవిత్ర ఖుర్ఆన్‌లో వారి సల్లం కొరకు కూడ వాడబడినది. ఒక చోట ఇట్లనెను. وَاِمَّا نُرِيَنَّكَ بَعْضَ الَّذِىْ نَعِدُهُمْ اَوْ نَتَوَفَّيَنَّكَ (యూనుస్–10 :47) ఇప్పుడు చెప్పండి. ఈ పదమునకు అర్థము శరీరముతో సహా ఆకాశమునకు లేపుటయే అయినచో ఇదే అర్థము వారి కొరకు కూడ చేసే హక్కు మనకు లేదా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే వెయ్యి రెట్లు తక్కువ స్థాయి కలిగిన ఇతని కొరకు ఈ పదము వాడబడినప్పుడు స్వంతంగా అర్థము కల్పితము చేసుకొని సజీవముగా ఆకాశమునకు తీసుకపోవుట అని చేయడం కాని గతము, భవిష్యత్తు కొరకు నాయకులైన వారి కొరకు కేవలం మరణము కంటే ఎక్కువ మరో అర్థము చేయరే! వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సజీవమైన ప్రవక్త. వారి జీవితము వలె మరొక సందేశహరుని జీవితము నిరూపితం కాలేదు. ఎవరైనా ప్రవక్త సజీవముగా వున్నారంటే వారు మా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అని మేము ఎంతో ఖచ్చితంగా, సవాలుగా నిరూపిస్తాము. సందేశహరుని జీవితము గురించి చాలా మహానులు పుస్తకములు రచించారు. మన వద్ద హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితము గురించి ఎంతటి అద్భుతమైన సాక్ష్యములు వున్నాయనగా వాటిని ఎవరు రద్దు చేయ లేరు. వాటిలోని ఒక

ముఖ్య విషయమేమనగా ఎవరి లాభములు, శుభములు కొనసాగతున్నవో అతడే సజీవమైన సందేశహరుడు. వారి కాలము నుండి ఇప్పటి వరకు అల్లాహ్ తఆలా ముస్లిములను వృథా చేయ లేదని మనము చూస్తున్నాము. ప్రతి శతాబ్ద ఆరంభములో తగిన రీతిలో సంస్కరణ చేపట్టుటకు అతడు ఎవరో ఒకరిని పంపాడు. తుదకు మహా ప్రవక్త జీవితమునకు సాక్ష్యము ఇచ్చుటకు ఈ శతాబ్దములో అతడు నన్ను పంపాడు. అల్లాహ్ తఆలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును రక్షిస్తు వచ్చాడని, రక్షించునని పవిత్ర ఖుర్ఆన్ ద్వారా కూడ నిరూపితమగుతున్నది. అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. اِنَّا نَحۡنُ نَزَّلۡنَا الذِّکۡرَ وَ اِنَّا لَہٗ لَحٰفِظُوۡنَ (అల్ హిజ్ర్-15:10) అనగా ఈ చర్చ (పవిత్ర ఖుర్ఆన్)ను మేమే అవతరింప జేసితిమి. నిశ్చయముగా మేమే దానిని రక్షింతుము. తప్పిపోయిన సామాగ్రిని తిరిగి పొందుటకు, ప్రజలకు గుర్తు చేయుటకు ప్రతి శతాబ్ద ఆరంభములో కొందరు వ్యక్తులు వస్తుంటారని اِنَّا لَہٗ لَحٰفِظُوۡنَ అను పదము సూచిస్తుంది.

మొదటి శతాబ్దము గడిచిపోయినప్పుడు మొదటి తరం కూడ అంతమగుతుందనే విషయము విధితమే. విజ్ఞానులు, ఖుర్ఆన్ హాఫిజ్లు, దైవ మిత్రులు, సత్యమూర్తులు కూడ మరణిస్తారు. కావున జాతిని జీవింపజేయుటకు ఎవరో ఒకరు జన్మించవలసి వుంటుంది. ఎందుకనగా రెండవ శతాబ్దములో ఇస్లాంను తాజాగా వుంచుటకు క్రొత్తగా ఎవరినైనా ఏర్పాటు చేయని యెడల ఈ ధర్మము మరణించును. అందుకే అతడు ప్రతి శతాబ్ద ఆరంభములో ఒక వ్యక్తిని పంపుతాడు. అతడు ఇస్లాంను రక్షిస్తాడు. దానికి నూతన జీవితమును ప్రసాదిస్తడు. ప్రపంచములో పుట్టినటువంటి దురాచారములు, అలవాట్లు, అలసత్వముల నుండి అతడు

ప్రజలను రక్షిస్తాడు.

ఈ విశిష్టత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకే లభించినది. ఇది వారి జీవితమునకు ఖండించలేని ఒక గొప్ప నిదర్శనము. కావున వారి ఉపకారములు, శుభముల పరంపర విశాలమైనది, అంతము లేనిది. ప్రతి కాలములో సమాజము వారి శుభములను పొందుతున్నది. వారితోనే జ్ఞానము పొందుతున్నది. తద్వారా అల్లాహ్ తఆలా ప్రేమను పొందును. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِىْ يُحْبِبْكُمُ اللّٰهُ (ఆలె ఇమ్రాన్-3:32) అనగా మీకు అల్లాహ్ పట్ల ప్రేమ వున్నచో నన్ను అనుసరింపుము. అప్పుడు అల్లాహ్ మిమ్ములను ప్రేమించును. దీని ద్వారా తెలియునదేమనగా అల్లాహ్ తఆలా ప్రేమ ఏ శతాబ్దములో కూడ ఈ సమాజమును వీడలేదు. ఇదే విషయము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితమునకు ఒక ప్రకాశించు నిదర్శనము. కాని హజ్రత్ ఈసా జీవితము ఈ విధంగా నిరూపితం కాలేదు. వారి జీవితములోనే ఎటువంటి పీడనము ఏర్పడినదనగా మరే ప్రవక్త జీవితములో అటువంటి పీడనము ఏర్పడ లేదు. అందుకే హజ్రత్ ఈసా అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా ఇట్లు ప్రశ్నించవలసి వచ్చెను. ءَاَنْتَ قُلْتَ لِلنَّاسِ اتَّخِذُوْنِىْ وَاُمِّىَ اِلٰهَيْنِ (అల్ మాయిదహ్-5: 117) అనగా నన్ను నా తల్లిని అల్లాహ్‌కు తప్ప ఇద్దరు ఆరాధ్య దైవములను చేసికొనుమని మనుజులతో చెప్పి వుంటివా? హజ్రత్ ఈసా అలైహిస్సలాం సిద్ధము చేసిన జమాఅత్ ఎంత బలహీనంగా వుండెననగా స్వయంగా ఈ క్రైస్తవులే ఈ విషయమును అంగీకరిస్తారు.

వారి ప్రత్యేక పవిత్ర శక్తి, ప్రభావమునకు ఉదాహరణగా

నిలచిన పన్నెండు శిష్యులలో యహూద ఇస్‌క్ర్యూతి అనే నామము గల ఒక శిష్యుడు ముప్పై (30) రూ॥ తీసుకొని తమ నాయకుడు, గురువును విక్రయించెనని ఇంజీల్ ద్వారా ఋజువగుతుంది. మొదటి స్థానములో వున్నటువంటి రెండవ శిష్యుడు పవిత్రమైన శిష్యునిగా పేరు పొందెను. అతని చేతిలో స్వర్గపు తాళం చెవులుండెను. అనగా పిత్రస్. అతడు ఎదుట నిలబడి మూడు సార్లు శాపము వేసెను. స్వయంగా హజ్రత్ మసీహ్ సమక్షములో ఇటువంటి ప్రభావము, ప్రయోజనముండగా ఇప్పుడు అనగా 1900 సం॥లు గడిచిన తర్వాత ఏమి మిగిలి వుంటుందో మీరు అంచనా వేయండి. దీనికి భిన్నంగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సిద్ధము చేసిన జమాఅత్ ఎంతో స్వచ్ఛమైనది, విశ్వసనీయత కలిగినది. అనుచరులు వారి కొరకు ప్రాణాలు త్యాగం చేశారు. స్వస్థలములను విడిచి పెట్టారు. బంధుమిత్రులను సైతం పోగొట్టుకున్నారు. మొత్తమ్మీద వారి కొరకు దేనిని లెక్క చేయలేదు. ఇదెంత గొప్ప ప్రభావము. ఈ ప్రభావమును కూడ వ్యతిరేకులు ఒప్పుకున్నారు. అనంతరం వారి ప్రభావాల పరంపర నిలిచి పోలేదు. ఇప్పటి వరకు అది కొనసాగుతున్నది. పవిత్ర ఖుర్ఆన్ బోధనలో అదే ప్రభావము, అవే శుభములు ఇప్పటికి వున్నవి. ప్రస్తావించదగ్గ ప్రభావమునకు మరో ఉదాహరణ గలదు. అనగా ఇంజీల్ ఎక్కడ కనిపించదు. వాస్తవానికి నిజమైన ఇంజీల్ ఏదో? అది ఏ భాషలో వుండెనో? ఎక్కడ వుండెనో? స్వయంగా క్రైస్తవులకే తెలియదు. కాని పవిత్ర ఖుర్ఆన్ రక్షణ మొదటి నుండి జరుగుతు వస్తుంది. దాని ఒక్కొక్క అక్షరము, బిందువు అటు ఇటు అయ్యే ప్రసక్తి లేదు. ఎంతటి పకడ్బందీగా రక్షణ జరిగినదనగా ప్రతి దేశము, జాతిలో వేలాది, లక్షలాది మంది

పవిత్ర ఖుర్‌ఆన్‌ను కంఠస్తం చేసిన వారు (హాఫిజ్లు) వున్నారు. వారందరిలో ఏకాభిప్రాయము కూడ గలదు. సదా జ్ఞాపకము చేస్తారు, వినిపిస్తారు. ఇవి వారి (సల్లం) శుభములు, సజీవ శుభములు కావా? వీటి ద్వారా వారి జీవితము ఋజువగుతుందా లేదా? చెప్పండి.

సారాంశమేమనగా పవిత్ర ఖుర్‌ఆన్ రక్షణ పరంగా, ధర్మ పునరుద్ధరణ కొరకు ప్రతి శతాబ్దము ఆరంభములో సంస్కర్త అవతరించుననే హదీసు పరంగా, నేటి వరకు కొనసాగుతున్న వారి శుభములు, ప్రభావములతో ఇంకా వారు బ్రతికి వున్నారని ఋజువగుతుంది. హజ్రత్ ఈసా అలైహిస్సలాం బ్రతికివున్నారనే విశ్వాసము ప్రపంచమునకు ఏ ప్రయోజనము కలిగించినదనే విషయము గ్రహించదగినది. ప్రవర్తనపరంగా లేదా సత్కర్మల పరంగా సంస్కరణ ఏర్పడినదా లేక పీడనము కలిగినదా? ఈ విషయము గురించి ఎంత వరకు గ్రహిస్తామో అంతే దీని దృష్టత్వములు బహిర్గతమగును. ఈ విశ్వాసము వలన ఇస్లాంనకు తీరని నష్టము వాటిల్లినదని నేను సత్యా సత్యముగా తెలుపుతున్నాను. తుదకు 40 కోట్ల మంది క్రైస్తవులుగా మారారు. వీరు ఒక నిజమైన దేవుణ్ణి వీడి ఒక బలహీన మానవుణ్ణి దేవునిగా సృష్టించుకున్నారు. క్రైస్తవము ప్రపంచానికి చేకూర్చిన లాభము విధితమే. అనగా క్రైస్తవము వలన ప్రపంచములో అనేక దుష్టమైన అలవాట్లు వ్యాపించినవి. ఎందుకనగా మానవుని స్వంత పాపములు ఇతరులపై మోపబడినప్పుడు అతడు పాపములు చేయుటకు ధైర్యవంతుడగును. క్రైస్తవము వ్యాపిపంజేసిన పాపము మానవజాతి కొరకు ఒక భయంకరమైన విషము. ఇటువంటి తరుణంలో ఈ విశ్వాసపు నష్టము మరింత పెరిగి పోవును.

మసీహ్ సజీవంగా వున్నారనే విషయమునకు ఈ కాలపు ప్రజలే బాధ్యులని నేను వ్యాఖ్యానించను. కొందరు మాజీలు పొరపాటుకు పాల్పడ్డారు. కాని వారు ఈ పొరపాటులో కూడ పుణ్యమే పొందారు. ఎందుకనగా పరిశోధకుని గురించి قد يخطئ ويصيب అనగా పరిశోధకుడు ఒక్కోసారి తప్పు చేయును, ఒక్కో సారి సరి చేయునని వ్రాసి వున్నది. కాని రెండు రకాలుగా అతనికి పుణ్యము లభించును. వాస్తవమేమనగా ఈ విషయము వారికి తెలియకూడదనే అల్లాహ్ తఆలా అభీష్టించెను. కనుక వారు తెలుసుకోలేక పోయారు. కహ్ఫ్ (గుహ) నివాసుల వలె వారికి ఈ విషయము తెలియ లేదు. నాకు సైతం ఈ విధంగా

اَمْ حَسِبْتَ اَنَّ اَصْحٰبَ الْكَهْفِ وَالرَّقِيْمِ ۙ كَانُوْا مِنْ اٰيٰتِنَا عَجَبًا

దైవవాణి అందినది. (అనగా కహ్ఫ్, రఖీమ్ వారు మా సంకేతములలో నుండి ఆశ్చర్యకరమైన (సంకేతముల)ని, (వీరి నిదర్శనము ఎన్నటికి లభించదని), నీవు భావింతువా?) ఇలాగే మసీహ్ బ్రతికి వున్నారనే సమస్య కూడ ఒక విచిత్రమైన రహస్యము. పవిత్ర ఖుర్ఆన్ ఎంతో స్పష్టముగా మసీహ్ మరణమును ఋజువు చేస్తుంది. హదీసుల ద్వారా ఈ విషయమే నిరూపితమగుతుంది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృత్యువును నిరూపించుటకు చదవబడిన సూక్తి సైతం ఈ విషయమునే నిరూపిస్తుంది. ఇంత స్పష్టముగా వున్నను అల్లాహ్ తఆలా ఈ విషయమును వారిపై బహిర్గతము చేయలేదు. అవతరించు మహ్ది కొరకు ఈ విషయము ను దాచి పెట్టెను. కనుక అతడు రాగానే ఈ రహస్యమును బహిర్గతము చేసెను.

అల్లాహ్ తఆలా కోరినప్పుడు ఒక రహస్యమును దాచి పెట్టును మరొక విషయమును బహిర్గతము చేయును. ఇది అతని

వివేకము. ఇదే విధంగా అతడు ఈ రహస్యమును కోరినంత కాలము వరకు దాచి పెట్టెను. కాని అతడు వచ్చినప్పుడు అతని హస్తమున ఈ విషయ రహస్యమును బహిర్గతము చేసెను. కనుక ఇప్పుడు నమ్మని వ్యక్తి మొండిగా వ్యవహరిస్తు అల్లాహ్ తఆలాను ఎదురించినట్లగును.

వాస్తవానికి మసీహ్ మరణ విషయములో ఇప్పుడు ఎలాంటి రహస్యము లేదు. అది అన్ని కోణాలలో స్పష్టమైపోయినది. పవిత్ర ఖుర్ఆన్ ద్వారా మసీహ్ మృత్యువు ఋజువగుతుంది. హదీసులు మరణమును బలపరుస్తున్నవి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మి'రాజ్ సంఘటన సైతం మరణనుము ధృవీకరిస్తుంది. వారొక రకంగా ప్రత్యక్ష సాక్ష్యమిస్తున్నారు. ఎందుకనగా వారు మి'రాజ్ రాత్రిన హ్రజత్ ఈసా (అ)ను హ్రజత్ యహ్యా ప్రక్కన చూచిరి. ఇంకా قُلْ سُبْحَانَ رَبِّيْ هَلْ كُنْتُ اِلَّا بَشَرًا رَّسُوْلًا (బనీ ఇస్రాయీల్-17:94) సూక్తి కూడ మసీహ్‌ని ఆకాశమునకు వెళ్ళకుండా నిలువరిస్తుంది. ఎందుకనగా ఆకాశముపై ఎక్కి మహిమ ప్రదర్శించాలని అవిశ్వాసులు వారిని అడిగినప్పుడు అల్లాహ్ తఆలా వారికి (అవిశ్వాసులకు) ఇట్లు సమాధానమిచ్చెను. قُلْ سُبْحَانَ رَبِّيْ هَلْ كُنْتُ اِلَّا بَشَرًا رَّسُوْلًا (బనీ ఇస్రాయీల్-17: 94) అనగా నా పోషకుడైన అల్లాహ్ తన వాగ్దానమును భంగము చేయడు. ఎందుకనగా మానవుడు ఇదే పృథ్వీపై జన్మించెను, ఇక్కడే మరణించునని అతడొకసారి నిర్ణయించెను. فِيْهَا تَحْيَوْنَ وَفِيْهَا تَمُوْتُوْنَ (అల్ ఆరాఫ్-7:26) నేనొక మానవుడైన ప్రవక్తను. ఈ మానవ జన్మ వలన నేను ఆకాశముపైకి ఎక్కలేను. యదార్థమేమనగా ఈ ప్రశ్నతో అవిశ్వాసుల ఉద్దేశమిదే. మానవుడు ఇదే భూమిపై జన్మించి, ఇక్కడే మరణించునని వారు విన్నందు వలనే అవకాశము

లభించగానే వారీ ప్రశ్న లేవనెత్తారు. దానికి సమాధానము వారికి ఎంతో చక్కగా ఇవ్వబడినందున వారు నోరు మూసుకోలేక తప్పలేదు. కావున మసీహ్ (అ) మృతి చెందారనే విషయము స్పష్టమైపోయినది. నిశ్చయముగా వారిని నిర్లక్ష్యములో పెట్టి జ్ఞానులను సత్కరించినందున ఇదొక గొప్ప మహిమగా మారెను.

ఈ కాలము పొందని వారు నిరపరాధలనే విషయమును కూడ మీరు గుర్తుంచుకోండి. వారిపై ఈ విషయము స్పష్టము కాలేదు. అప్పుడు వారు తమ పరిశోధనతో అర్థము చేసుకున్నందుకు అల్లాహ్ తఆలాతో ప్రతిఫలము, పుణ్యము పొందుదురు. కాని ఇప్పుడు ఆ కాలము కాదు. ఇప్పుడు అల్లాహ్ తఆలా ఈ ముసుగును తొలగించెను. దాగి వున్న ఈ రహస్యమును బహిర్గతము చేసెను. ఈ సమస్య దుష్ట, భయానక ప్రభావములను మీరు చూస్తున్నారు. ఇస్లాం క్షీణ దశలో వుంది. క్రైస్తవ ఆయుధము ఇదే మసీహ్ జీవితము. దీని ఆధారముగానే వారు ఇస్లాంపై దాడి చేస్తున్నారు. ముస్లిముల సంతానము క్రైస్తవుల చేతిలో బలైపోతున్నది. ఇటువంటి విషయములనే వినిపించి వారు ప్రజలను మోసము చేస్తున్నారని నేను నిజంగానే చెప్తున్నాను. ముస్లిములు అవివేకముతో వారి కొరకు కేటాయిస్తున్న విశిష్టతలను పాఠశాలలు, కళాశాలలో ప్రవేశపెట్టి ఇస్లాం నుండి దూరము చేస్తున్నారు. కావున ఇప్పుడు ముస్లిములను అల్లాహ్ తఆలా హెచ్చరించదలచెను.

మసీహ్ మరణ విషయముపై దృష్టి కేంద్రీకరించాలని, మసీహ్ సజీవముగా ఆకాశమునకు చేరుకున్నాడని విశ్వసించ కూడదనే విషయములు ఇస్లాం అభివృద్ధి కొరకు చాలా ముఖ్యమని ఇప్పుడు నేను ముస్లిములను హెచ్చరించదలచితిని. కాని నా వ్యతిరేకులు తమ దురదృష్టము వలన ఈ రహస్యమును అర్థము

చేసుకోవడం లేదు. అనవసరంగా అల్లరి చేస్తున్నారు. మనమందరము కలిసి మరణముపై గట్టి దృష్టి పెట్టినచో ఈ మతము (క్రైస్తవము) నిలువ లేదు. ఇస్లాం జీవితము ఈ మరణములోనే వున్నదని నేను నిశ్చయముగా తెలుపుతున్నాను. మసీహ్ సజీవంగా లేరని, మరణించారని నిరూపితమైనప్పుడు క్రైస్తవుల మతము ఎట్లు నిలుస్తుందని స్వయంగా వారినే ప్రశ్నించండి. ఇదొక్క విషయమే వారి మతమును అంతము చేయవచ్చునని వారు స్వయంగా నమ్ముతారు. కాని ముస్లిములే మసీహ్ జీవితమును విశ్వసిస్తు వారికి శక్తిని అందిస్తున్నారు, ఇస్లాంకు నష్టము కలిగిస్తున్నారు. వీరి పరిస్థితి ఈ (పారసీక) సామెత వలె నున్నది.

یکے برسرشاخ وبُن مے برید

(అనగా తాను ఒక కొమ్మ అంచున కూర్చొని, ఆ కొమ్మనే మొదటికి నరికి వేస్తున్న వ్యక్తి.)

ఇస్లాంనకు విరుద్ధముగానున్న ఆయుధమునే ముస్లిములు తమ చేతిలోకి తీసుకొన్నారు. ☼ తమ అవివేకము, అవగాహన రాహిత్యము వలన దానిని ఉపయోగించిరి. తద్వారా ఇస్లాంకు ఇంతటి నష్టము వాటిల్లినది. కాని ఆనందించదగ్గ విషయమేమనగా సరియైన సమయములో అల్లాహ్ వారికి ఈ విషయము తెలిపెను. శిలువను ధ్వంసము చేయుటకు సాటిలేని ఆయుధము వారికి

---

☼ బదర్‌లో ఇట్లు వివరణ గలదు: "క్రైస్తవులు ముస్లిముల తలలను నరుకుటకు ఈ ఆయుధమును వినియోగిస్తారు. కాని ముస్లిములు సైతం తమ తలలు నరుకుటకు వారికి సహాయకులుగా నిలుస్తున్న విషయము చాలా ఆశ్చర్యకరమైనది.

(అల్‌హకమ్ సంపుటి 10 నంబరు 6 దివి: 17 ఫిబ్రవరి 1906 పుట 2,3)

ప్రసాదించెను. దాని సహాయ, సహాకారము కొరకు అతడు ఈ సంస్థను స్థాపించెను. అల్లాహ్ తఆలా శుభము, కృపానుసారము మసీహ్ మరణపు ఆయుధము శిలువ మతమును ఎంత బలహీనము, శక్తిహీనంగా చేసెనో అందరికి తెలిసినదే. ఏదైనా వర్గము, తెగ తమ మతమును నాశనము చేయగలదంటే అది ఇదే సంస్థ అని క్రైస్తవ మత అభిమానులకు తెలుసు. ఇదే కారణము వలన వారు ప్రతి మతమును ఎదురించుటకు సిద్ధమైతారు, కాని ఈ సంస్థతో ఎదురుపడుటకు వెనుకంజ వేస్తారు. బిషప్ గారికి పోటీపడాలని ఆహ్వానము పంపబడినప్పుడు కొన్ని ఆంగ్ల పత్రికలు ఉత్సాహపరిచినను వారు మైదానములో దిగలేదు. దీనికి గల కారణమేమనగా క్రైస్తవమును ఓడించుటకు ఇతరులకు లభించనటు వంటి ఆయుధములు మనకు ప్రసాదించబడెను. వాటిలోని ప్రథమ ఆయుధము ఇదే మసీహ్ మరణ ఆయుధము. మృత్యువు అసలు ఉద్దేశము కాదు. క్రైస్తవుల ఈ ఆయుధము వలన ఇస్లాంకు నష్టము కలిగినది. అల్లాహ్ తఆలా ఈ తప్పును సవరించ దలచెను. కావున ఎంతో అద్భుతంగా ఈ తప్పును సరిదిద్దెను.

ఇంతే కాక ఇస్లాంలో ఏర్పడినటువంటి తప్పులను, దురాచారములను దూరము చేయుట కూడ ఒక ఉద్దేశము. ఈ సంస్థ మరియు ఇతర సంస్థలలో ఎలాంటి తేడా లేదనుట అవగాహన రాహిత్యమగును. ప్రస్తుత ముస్లిములలో ఎలాంటి వ్యత్యాసము ఏర్పడనిచో, రెండు ఒకే రకంగా వున్నచో ఈ సంస్థను అల్లాహ్ తఆలా అనవసరంగా ఏర్పాటు చేశాడా? ఈ రకంగా ఆలోచించుట ఈ సంస్థ తీవ్ర అవమానమగును, అల్లాహ్ తఆలా దృష్టిలో అమర్యాదతో కూడిన సాహసమగును. ఆచరణపరంగాను, విశ్వాసము పరంగాను ప్రపంచములో ఘోరమైన అంధకారము

అలుముకున్నదని అల్లాహ్ తఆలా పదే పదే తెలిపెను. ఏ దైవ ఏకత్వము కొరకు ప్రపంచమునకు అనన్య ప్రవక్తలు, సందేశహరులు అవతరించి, అందుకు వారు నిర్విరామ శ్రమ, కృషి చేశారో దానిపై ఒక చీకటి ముసుగు పడినది. ప్రజలు అనేక రకాల అన్యారాధనలో నిమగ్నమై వున్నారు. ప్రపంచమును ప్రేమించకండని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. కాని ఇప్పుడు ప్రాపంచిక ప్రేమ ప్రతి హృదయమును జయించి వున్నది. ఎవరిని చూసినా దాని ప్రేమలోనే లీనమై వున్నారు. ధర్మము కొరకు ఒక్క పుల్ల లేపవలెనని చెప్పినా ఆలోచనలో పడిపోతాడు, వేలాది సాకులు వెతుకుతారు. ప్రతి రకమైన దుష్కర్మ, నేరమును ధర్మబద్ధమని భావించబడెను. అన్ని రకాల నిషేధ కర్మలను బాహాటంగా చేస్తున్నారు. ధర్మము మొత్తానికి నిరాశ్రయ, అనాథ అవుతుంది. ఇలాంటి పరిస్థితిలో ఇస్లాంకు సహకరించని, వెన్నుతట్టనిచో ఇస్లాం కు సహకరించు కాలము మరెప్పుడు వచ్చును. ఇస్లాం కేవలము నామమాత్రముగా మిగిలి పోయినది. ఇప్పుడు కూడ రక్షించబడనిచో అది నామరూపాల్లేకుండా పోవుటలో అనుమానము లేకుండెను. ఇతర ముస్లిములలో తేడా ఏమున్నది? అని అనుట అవివేక ఫలితమగును. కేవలము ఒక్క విషయము వున్నచో ఇంత శ్రమించ వలసిన అవసరమేమున్నది. ఒక సంస్థ ఏర్పాటు చేయవలసిన అవసరమేమున్నది? ఏమియును తెలియని విధమైన అంధకారము అలుముకున్న విషయమును అల్లాహ్ తఆలా బహిర్గతపరచిన విషయము నాకు తెలుసు. ఏ దైవ ఏకత్వముపై మనకు గర్వముండెనో, దేనిని ఇస్లాం సత్కారముగా భావిస్తుండెనో అది కేవలం మాటల వరకే పరిమితమైనది. వాస్తవానికి ఆచరణ, విశ్వాసపరంగా దైవ ఏకత్వమును విశ్వసిస్తున్న వారు చాలా తక్కువే

వున్నారు. ప్రపంచమును ప్రేమించకూడదని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించి యుండిరి. కాని ఇప్పుడు ప్రతి ఒక్కరు ఇందులోనే మునిగి పోయిరి. ఇప్పుడు ధర్మము నిస్సహాయ, అనాథగా మారినది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్పష్టముగా ఇట్లు ఉపదేశించిరి. حبُّ الدّنیا رَأس کُلّ خطیئةٍ (అనగా ప్రపంచమును ప్రేమించుటయే ప్రతి తప్పుకు మూలము) ఇదెంతటి పవిత్రమైన, సత్యమైన వాఖ్యము. కాని నేడు చూడండి ప్రతి ఒక్కరు ఈ తప్పిదములో పడి వున్నారు. మన వ్యతిరేకులైన ఆర్యులు, క్రైస్తవులు తమ మత వాస్తవికతను మంచిగా అర్థము చేసుకున్నారు. కాని ఇప్పుడు వారు దానిని ఆచరించాలని భావిస్తున్నారు. తమ తమ ప్రధాన సూత్రములు, బాహ్య విషయములు మంచిగా లేవని క్రైస్తవులకు బాగుగా తెలుసు. ఒక మానవుణ్ణి దేవునిగా మార్చుడం మంచిది కాదు. నేటి కాలములో తత్వము, ప్రకృతి, సామాన్య శాస్త్ర విద్యలు అభివృద్ధి చెందాయి. మసీహ్ ఒక బలహీన, శక్తిహీనుడైన మానవుడైనందున ఎలాంటి అద్భుత శక్తి కలిగి లేకుండెనని ప్రజలు మంచిగా అర్థము చేసుకున్నారు. ఈ విద్యలను చదివిన తర్వాత, స్వీయ అనుభవము కలిగి వున్నందున, మసీహ్ బలహీనతలు, అశక్తులను చూసిన తర్వాత అతడు దేవుడని విశ్వసించుట అసంభవము. ఇది పూర్తిగా అసాధ్యము.

స్త్రీ అనగా హవ్వాతోనే అన్యారాధన మొదలైనది. స్త్రీతోనే దీనికి పునాది పడినది. ఆమె అల్లాహ్ తఆలా ఆదేశమును వీడి షైతాన్ ఆదేశమును నమ్మెను. ఈ పెద్ద అన్యారాధన అనగా క్రైస్తవ ధర్మమును కూడ స్త్రీలే నమ్ముతారు. మానవుని స్వభావము ఈ ధర్మము అనగా క్రైస్తవ ధర్మమును దూరము నుండే నెట్టి వేస్తుంది,

దానిని ఎన్నడు స్వీకరించదు. ప్రపంచ కోరిక మధ్యలో రాకున్నచో క్రైస్తవులలోని అధికులు నేడు ఇస్లాంలో చేరిపోయేవారు. కొందరు క్రైస్తవులు రహస్యముగా ముస్లిములుగా వుండిరి. వారు తమ ఇస్లాంను దాచి పెట్టారు. కాని మరణిస్తున్న సమయములో తమ మరణ వాంగ్మూలములో ఇస్లాంను వ్యక్తపరిచారు. ఇటువంటి వారిలో గొప్ప గొప్ప పదవిదారులుండిరి. వారు ప్రపంచ ప్రేమ వలన జీవితములో ఇస్లాంను దాచి పెట్టారు. కాని తుదకు బహిర్గత పరచవలసి వచ్చెను. ఆయా వ్యక్తులలో ఇస్లాం స్థానము కల్పించుకొని నేడు ప్రగతి చెందుతున్నట్లు నేను చూస్తున్నాను. ప్రపంచ ప్రేమ ప్రజలను ఆవహించుకొని వున్నది.

సారాంశమేమనగా అంతర్గత విభేదమునకు కూడ ఈ ప్రపంచ ప్రేమే కారణమైనది. ఎందుకనగా అల్లాహ్ తఆలా ప్రీతి మాత్రమే ప్రధానమైనచో ఫలానా వర్గపు సూత్రములు స్వచ్ఛమైనవని సులభంగా అర్థమయ్యేది. కావున వారు వాటిని స్వీకరించి ఒక్కరై పోయేవారు. ఇప్పుడు ప్రపంచ ప్రేమ వలన ఈ దుష్టత్వము ఏర్పడుతుంది. కావున ఇటువంటి వారిని ముస్లిములని ఎలా అనవచ్చును. వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలలో నడవడం లేదు. కావున అల్లాహ్ తఆలా ఇట్లు సూచించెను. قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِىْ يُحْبِبْكُمُ اللّٰهُ (ఆలె ఇమ్రాన్-3:32) అనగా చెప్పుము. అల్లాహ్ తఆలాను ప్రేమిస్తున్నచో నన్ను అనుసరించండి. అల్లాహ్ తఆలా కూడ మిమ్ములను మిత్రులుగా చేసుకొనును. ఇప్పుడు ఈ దైవ ప్రేమ బదులు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ బదులు ప్రపంచ ప్రేమకు ప్రాధాన్యతనిస్తున్నారు. ఇదే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణా? హజ్రత్ ముహమ్మద్

సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచ ప్రేమికులా? వారు వడ్డీ తీసుకునేవారా? వారు విధులు, దైవ ఆదేశములను పాటించుటలో నిర్లక్ష్యము పాటించేవారా? అల్లాహ్ శరణము వేడుకొంటున్నాను. వారిలో దాంబికముండెనా? అసత్యముతో ఏకీభవించేవారా? ప్రపంచమునకు ధర్మముపై ప్రాధాన్యతనిచ్చే వారా? గ్రహించండి.

వారి సల్లం అడుగుజాడలలో నడుచుటయే అనుసరణ అనబడును. అప్పుడు చూడండి అల్లాహ్ తఆలా పరిపరి విధాలా శుభములు అందించును. అనుచరులు ఆ విధంగా నడుచుకొన్నారు. అప్పుడు అల్లాహ్ తఆలా వారిని ఎంతటి స్థాయికి చేర్చాడో చూడండి. వారు ప్రాపంచికమును కాలుతో తన్నిరి. ప్రాపంచిక ప్రేమ నుండి పూర్తిగా దూరమైరి. తమ కోరికలను చంపివేసుకొనిరి. కావున ఇప్పుడు మీరు తమ స్థితిని వారితో పోల్చి చూసుకోండి. వారి అడుగుజాడలలో నడుస్తున్నారా? విచారము! అల్లాహ్ తఆలా వారితో ఏమి కోరుతున్నాడో ? ప్రజలు ఇప్పుడు అర్థం చేసుకోవడం లేదు. رَأس كُلّ خطيئةٍ (ప్రతి తప్పుకు ఒక మూలముంటుంది.) ఇది చాలా పిల్లలను ఇచ్చినది. ఒక వ్యక్తి న్యాయస్థానానికి వెళ్ళి రెండు అణాలు తీసుకొని అసత్య సాక్ష్యము చెప్పుటలో కొంచమైనా సిగ్గు పడడు. మొత్తం నిజమైన సాక్ష్యములను ప్రవేశపెట్టుతున్నామని న్యాయవాదులందరు చెప్పగలరా! నేడు ప్రపంచ పరిస్థితి చాలా సున్నితమైనది. ఏ కోణములో ఏ విధంగా చూసినా అబద్ధ సాక్ష్యములు సిద్ధము చేస్తున్నారు. అబద్ధ వాజ్యము వేయుట పెద్ద విషయమేమి కాదు. కల్పిత పట్టాలు తయారు చేస్తున్నారు. ఏదేని ఒక విషయము చెప్పినచో సత్యమును పూర్తిగా విస్మరిస్తారు. ఈ సంస్థ అవసరం లేదని వాదించే వారిని అడగండి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన ధర్మము ఇదేనా?

అల్లాహ్ తఆలా అబద్ధమును మలినమని నిర్ణయించి దానితో దూరముండవలెనని అల్లాహ్ తఆలా సూచించెను.

اِجۡتَنِبُوا الرِّجۡسَ مِنَ الۡاَوۡثَانِ وَ اجۡتَنِبُوۡا قَوۡلَ الزُّوۡرِ ۝۳۱

(అల్ హజ్-22:31) విగ్రహారాధనతో అసత్యమును జోడించెను. కనుక ఒక మూర్ఖుడు అల్లాహ్ తఆలాను వీడి రాయిపై తల పెట్టినట్లే తమ స్వార్థము కొరకు సత్యము, సన్మార్గమును వీడి అసత్యమును ఆశ్రయించును. అందుకే అల్లాహ్ తఆలా దీనిని విగ్రహారాధనతో జోడించి, దానితో కలిపి వేసెను. ఒక విగ్రహారాధకుడు విగ్రహముతో మోక్షమును కోరినట్లే అసత్యుడు కూడ తన తరపున విగ్రహమును సిద్ధము చేస్తాడు. ఈ విగ్రహము ద్వారా మోక్షము లభించునని భావిస్తాడు. ఎంతటి దుష్టత్వము ఏర్పడినది. విగ్రహారాధకులుగా ఎందుకు వున్నారు, ఈ మలినము ను వదిలి పెట్టండి అని చెప్పినచో ఇది లేనిదే పని జరగదని అంటారు. అబద్ధమునే తమ జీవిత ఆధారముగా భావిస్తున్నారు. ఇంతకంటే దురదుష్టకరము మరేమి వుండును. తుదకు సత్యమే జయించును, దానికే మేలు, విజయము లభించునని నేను మీకు నమ్మకం కలిగిస్తున్నాను.

నాకు బాగా గుర్తున్నది. నేనొకసారి ఒక వ్యాసము అమృత్సర్ పంపాను. దానితో కలిసి ఒక ఉత్తరము కూడ వుండెను. రలియా రామ్ వకీల్ పత్రిక గురించి వుండెను. నా ఈ ఉత్తరమును తపాలా శాఖ చట్టములకు విరుద్ధంగా భావిస్తు వాజ్యము వేయబడెను. ఆ ఉత్తరమును తిరస్కరిచండం తప్ప విముక్తికి మరో మార్గము లేదని న్యాయవాదులు సైతం నాకు తేల్చి చెప్పారు. అనగా అబద్ధము తప్ప ఎలాంటి మార్గము లేదు. కాని నేను దీనిని ఏమాత్రం ఇష్టపడ లేదు. సత్యము చెప్పినచో శిక్ష పడినట్లయితే పడును. కాని నేను

అబద్ధం చెప్పను. తుదకు ఆ వాజ్యము న్యాయస్థానములో ప్రవేశ పెట్టబడెను. తపాళా శాఖ అధికారి దావాదారునిగా హాజరయ్యెను. నన్ను ప్రశ్నించినప్పుడు అది నా ఉత్తరమే, కాని నేను దానిని వ్యాసపు భాగమని భావించి పెట్టాను అని చెప్పాను. న్యాయమూర్తికి ఈ విషయము అర్థమైనది. అల్లాహ్ తఆలా అతనికి విషయము అర్థమయ్యేలా చేసెను. తపాళా శాఖ అధికారి చాలా పట్టుబట్టాడు. కాని అతడు ఒక్కటి వినకుండా నన్ను నిర్దోషిగా పంపించాడు. ✡

అబద్ధము చెప్పనిదే పూట గడవదని నేనెలా చెప్పగలను. ఇవన్ని పూర్తిగా పనికిమాలిన విషయములు. వాస్తవానికి సత్యమేవ

✡ ఈ సంఘటన బదర్ పత్రికలో మరికొంత వివరంగా ఇట్లు గలదు. సుమారు 27 లేదా 28 సంవత్సరములు గడిచినవి. లేదా ఇంకా కొంత ఎక్కువ కాలమే కావచ్చును. ఆర్యులకు పోటీగా ఇస్లాంను బలపరుస్తు నేనొక వ్యాసమును ఒక క్రైస్తవుని ముద్రణాలయమునకు పంపాను. దాని యజమాని పేరు రలియారామ్ కాగా అతడు ఒక న్యాయవాది కూడ. అతడు ఒక పత్రిక ప్రచురిస్తుండెను. ఒక వ్యాసమును ముద్రించాలనే ఉద్ధేశముతో రెండు వైపుల తెరిచి వున్న ఒక ప్యాకెట్ రూపంలో అతనికి పంపితిని. ఆ ప్యాకెట్‌లో ఒక ఉత్తరము కూడ పెట్టాను. ఇస్లాంను దృవీకరిస్తు ఇతర మతాల అసత్యములను బహిర్గతము చేయు అంశములు ఆ ఉత్తరములో వుండెను. వ్యాసమును ప్రచురించాలని గట్టిగా వ్రాయబడెను. అందుకే ఆ క్రైస్తవుడు వ్యతిరేక మతస్తుడైనందున చాలా ఆగ్రహానికి గురయ్యెను. దైవికముగా అతనికి ఒక అవకాశము కూడ లభించెను. అనగా విడిగా వుండవలసిన ఒక ఉత్తరమును ప్యాకెట్‌లో పెట్టుట చట్టరీత్యా నేరమనే విషయము నాకు ఏమాత్రం తెలియకుండెను. ఇటువంటి నేరములో తపాళా శాఖ చట్టముల ప్రకారము ఐదు వందల రూపాయల జరిమానా లేదా ఆరు నెలల కారాగారము విధించబడును. కావున అతడు తపాళా శాఖ అధికారులకు ఈ విషయము చేరవేసినందున నాపై వాజ్యము మోపబడెను. ఈ వాజ్యము గురించి నాకు సమాచారము అందకముందే రలియారామ్ నన్ను కాటేసేందుకు ఒక సర్పము నా వైపు పంపినట్లు, నేను దానిని →

జయతే. ఇప్పటికి నేను ఆ సంఘటనను గుర్తు చేసుకున్నప్పుడు దైవ అభీష్టము మేరకు నడుచుకున్నాని నాకు ఒక రకమైన ఆనందము కలుగుతుంది. అతడు మాకు సహకరించెను. ఎలా

చేప వలె వేంపి అతనికి తిరిగి పంపినట్లు ఒక దివ్యస్వప్నములో అల్లాహ్ తఆలా నాకు తెలిపెను. చివరికి ఆ వాజ్యము న్యాయస్థానములో తీర్మాణించబడిన విధానము ఒక ఉదాహరణ రూపంలో న్యాయవాదులకు ఉపయోగపడునని నాకు తెలుసు.

సారాంశమేమనగా ఈ నేరము వలన నేను గుర్దాస్‌పూర్ జిల్లా కేంద్రములో పిలువబడితిని. సలహా కోరబడిన న్యాయ వాదులందరు అబద్ధము తప్ప మరొక మార్గము లేదని, ఆ ప్యాకెట్‌లో మేము ఉత్తరము పెట్టలేదని వాంగ్మూలము ఇవ్వవలెనని, రలియారామ్ స్వయంగా ఆ ఉత్తరము పెట్టి వుండవచ్చునని చెప్పాలని అభిప్రాయపడుతు భరోసా కూడ ఇచ్చారు. ఇలా వాంగ్మూలము ఇచ్చినచో తీర్పు వెలువడునని, ముగ్గురు, నలుగురు అసత్య సాక్షులను ప్రవేశ పెట్టినచో నిర్దోషిగా బయటపడవచ్చునని చెప్పిరి. లేనిచో వాజ్యము స్థితి చాలా కఠినమైనదని, విముక్తికి మరో మార్గము లేదనిరి. కాని నేను ఎట్టి పరిస్థితిలో సత్యమును వీడలేనని, జరిగేదేదో జరుగుతుందని వారందరికి నేను స్పష్టంగా సమాధానమిచ్చితిని. అప్పుడు అదే రోజు లేదా మరుసటి రోజు నన్ను ఒక ఆంగ్లేయుని న్యాయస్థానములో ప్రవేశ పెట్టబడెను. నాకు వ్యతిరేకంగా తపాళా శాఖ అధికారి దావాదారునిగా హాజరయ్యెను. అప్పుడు న్యాయమూర్తి స్వయంగా తన స్వదస్తూరితో నా వాంగ్మూలము వ్రాసెను. మీరు ఈ ఉత్తరమును తమ ప్యాకెట్‌లో పెట్టారా, ఈ ఉత్తరము, ఈ ప్యాకెట్ మీదేనా? అని అతడు నన్ను మొట్టమొదట అడిగెను. అప్పుడు నేను నిస్సంకోచంగా ఇట్లు సమాధానమిచ్చాను. ఈ ఉత్తరము నాదే, ఈ ప్యాకట్ నాదే. నేను ఈ ఉత్తరమును ఈ ప్యాకెట్‌లో పెట్టి పంపాను. కాని ప్రభుత్వమునకు పన్ను రీత్యా నష్టము కలగాలనే ఉద్ధేశముతో నేను ఈ పని చేయలేదు. ఈ ఉత్తరమును ఈ ప్యాకెట్‌లోని ఒక భాగమని మాత్రమే నేను భావించాను. ఇందులో వ్యక్తిగత విషయమేమి లేదు. ఈ విషయము వినగానే ఆ ఆంగ్లేయుని మనసును అల్లాహ్ తఆలా నా వైపు మరల్చెను. నాకు వ్యతిరేకంగా తపాళా శాఖ అధికారి చాలా మొత్తుకున్నాడు. ఆంగ్లములో సుదీర్ఘ ఉపన్యాసములు చేశాడు. అవి నాకు అర్థము

సహకరించాడనగా అదొక సంకేతముగా నిలిచినది.

وَمَنۡ يَّتَوَكَّلۡ عَلَى اللّٰهِ فَهُوَ حَسۡبُهٗ (అత్తలాఖ్-65:4)

అనగా (అల్లాహ్‌ను నమ్ము వానికి అతడు (అల్లాహ్) చాలు.) నిశ్చయముగా అసత్యము వంటి దారిద్ర వస్తువు మరొకటి లేదని గుర్తుంచుకోండి. సత్యము పలికినవారు బంధించబడుతారని ప్రజలందరు అంటారు. కాని దీనిని నేనెలా నమ్మగలను? నాపై ఏడు వాజ్యములు మోపబడినవి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఒక్క పదము కూడ అబద్ధము వ్రాయవలసిన అవసరం రాలేదు. ఏ ఒక్క దానిలోనైనా అల్లాహ్ తఆలా నన్ను ఓటమి గురి చేశాడో ఎవరైనా చెప్పండి. అల్లాహ్ తఆలా స్వయముగా సత్యమును బలపర్చును, ధృవీకరించును. సత్యవంతుణ్ణి అతడు శిక్షించుట సాధ్యమా? ఇలా జరిగినచో ప్రపంచములో ఎవరైనా సత్యము పలుకుటకు సాహసించునా? అల్లాహ్ తఆలాపై నమ్మకమే సడలి

కాలేదు. కాని నాకు అర్థమైన విషయమేమనగా ప్రతి ఉపన్యాసము తర్వాత న్యాయమూర్తి ఆంగ్లములో "నో, నో" అని అతని మాటలన్నిటిని తిరస్కరిస్తుండెను. చివరికి ఆ దావాదారుడైన అధికారి కారణాలన్నిటిని ప్రవేశపెట్టి, తమ కోపమును మొత్తం వెళ్లగక్కిన తర్వాత న్యాయమూర్తి తీర్పు వ్రాయుటకు సంకల్పించెను. బహుశా ఒకటి లేదా ఒకటిన్నర వరుసలు వ్రాసి సరే, మీరిప్పుడు వెళ్ళిపోవచ్చునని అన్నాడు. ఇది విని నేను న్యాయస్థాన గది నుండి బయటికి వచ్చాను. ఆ ఆంగ్ల అధికారికి విరుద్ధంగా నాకు విజయము ప్రసాదించిన అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలిపినాను. అప్పుడు సత్యపు శుభము వలన ఈ ఆపద నుండి అల్లాహ్ తఆలా నాకు విముక్తి అందించాడని నాకు తెలుసు. అంతకు ముందు నేను దివ్య స్వప్నములో ఇట్లు కూడ చూశాను. ఒక వ్యక్తి నా టోపీ తొలగించుటకు చెయ్యి వేసెను. ఇదేమి చేస్తున్నావు? అని నేను ప్రశ్నించితిని. బదులుగా అతడు టోపీ నా తలపైనే వుంచుతు అంతా శుభమే జరుగునని అనెను.

(బద్‌ర్ సంపుటి 6 పుట 3 దివి: 9 ఫిబ్రవరి 1906)

పోవును. సత్యమూర్తులు జీవించి వుండగానే మరణింతురు.

నిజమైన విషయమేమనగా సత్యము పలికినందుకు ప్రజలు శిక్షకు గురికారు. వారి కొన్ని అతి గుప్త పాపముల వలన, మరొక అబద్ధము వలన వారు శిక్షించ బడుతారు. వారి నేరముల, దుష్టత్వముల ఒక పరంపర అల్లాహ్ తఆలా వద్ద వుంటుంది. వారు అనేక పాపములకు పాల్పడినందున ఏదో ఒక దానిలో వారు శిక్షను అనుభవిస్తారు.

నా ఉపాధ్యాయులలో ఒకరు బటాలా నివాసులైన గుల్ అలీ షాహ్ నామము గల వారుండిరి. వారు షేర్ సింగ్ కుమారుడైన ప్రతాప్ సింగ్‌కు పాఠాలు చెప్పేవారు. వారిట్లు తెలిపిరి. ఒకసారి ఉప్పు కారం ఎక్కువైనందున షేర్ సింగ్ తమ వంట మనిషిని తీవ్రంగా కొట్టెను. వారు చాలా సాదా స్వభావము కలిగి వున్నందున మీరు చాలా దౌర్జన్యమునకు పాల్పడ్డారని వారు అతనితో అనిరి. బదులుగా షేర్ సింగ్ ఇట్లనెను. ఇతడు నా వంద మేకలను దొంగలించిన విషయము మౌల్వీ గారికి తెలియదు. ఇదే విధంగా మానవుని నేరములు పేరుకు పోతాయి. కావున ఏదో ఒక సందర్భమున పట్టుబడి శిక్షకు గురవుతాడు. ☼ సత్యమును అవలంభించిన వ్యక్తి ఎన్నడు అవమానానికి గురికాడు. ఎందుకనగా అతడు అల్లాహ్ తఆలా సంరక్షణలో వుంటాడు. అల్లాహ్ తఆలా రక్షణ వంటి సురక్షిత కోట, కవచం మరొకటి లేదు. కాని అర్థవంతమైన విషయముతో ఎలాంటి ప్రయోజనము వుండదు. దాహము వేసినప్పుడు ఒక్క చుక్క నీరు సరిపోవునని

☼ బదర్‌లో ఇట్లు గలదు. "మానవుడు పాపము ఒక సందర్భమున చేస్తాడు, కాని మరొక సందర్భమున పట్టుబడుతాడు".

(బదర్ సంపుటి 2 నంబర్ 6 పుట 3 దివి: 9 ఫిబ్రవరి 1906)

ఎవరైనా చెప్పగలరా! తీవ్రమైన ఆకలితో వున్నప్పుడు ఒక మెతుకు లేదా బుక్కతో కడుపు నిండునా? నిండనే నిండదు. కడుపు నిండా త్రాగనంత వరకు, భుజించనంత వరకు సంతృప్తి కలుగదు. ఇదే విధంగా కర్మలు ఉత్తమ, పరిపూర్ణ స్థాయికి చేరనంత వరకు ఆశించిన తరహాలో అవి ఫలములు, ఫలితములు పండించవు. లోపములతో కూడిన కర్మలు అల్లాహ్ తఆలాను ఆనందింపచరచ లేవు, అవి శుభప్రదము కాజాలవు. నా అభీష్టము మేరకు కర్మలు చేసిన వారికి నేను శుభము కలిగింతునని అల్లాహ్ తఆలా వాగ్దానము చేశాడు.

సారాంశమేమనగా అబద్ధము, అసత్యము చెప్పనిదే పూట గడవదను విషయములను ప్రాపంచిక ప్రేమికులు స్వయంగా కల్పించుకుంటారు. ఫలానా వ్యక్తి వాజ్యములో సత్యము చెప్పినందుకు నాలుగు సంవత్సరముల శిక్ష పడెనని ఒకరంటారు. ఇవన్ని అజ్ఞానము వలన ఏర్పడుతున్నావని నేను మరీ మరీ చెప్తున్నాను.

کسبِ کمال کُن کہ عزیزے جہاں شوی

(అనగా ప్రజలలో అభిమానము, ఆదరణ పొందుటకు పరిపూర్ణత సాధించుము.)

ఇవి లోపాల ఫలితములు. పరిపూర్ణత ఇటువంటి వృథా ఫలములను అందించదు. ఒక వ్యక్తి లావుగా నున్న చద్దరులో గ్రాసం నింపుకున్నచో అతడు దర్జీ అనబడడు. విలువైన పట్టు వస్త్రాలను కూడ అతడు కుట్టగలడని ఖచ్చితముగా చెప్పలేము. అతడికి ఇటువంటి వస్త్రములు ఇచ్చినచో అతడు తప్పకుండా వాటిని పనికి రాకుండా చేయును. కల్పితమైన పుణ్యము ఏ విధంగాను పనికి రాదు. అల్లాహ్ తఆలా దృష్టిలో దానికి ఎలాంటి ప్రాధాన్యత

లేదు. కాని ఈ ప్రజలు దానిపై గర్వ పడుతున్నారు, దాని ద్వారా మోక్షము ఆశిస్తున్నారు. అతడు స్వయంగా ఇట్లు నుడివెను. فَمَنْ يَّعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَّرَهٗ (అజ్జిల్‌జాల్‌-99:8) (అనగా ఎవడేని ఒక అణువు సమానము పుణ్యము చేసినను దాని (ఫలితము) చూసుకొనును.) కావున ఇసుమంత పుణ్యము చేసినను దానికి ప్రతిఫలము అల్లాహ్ తఆలాతో పొందును. ఇంత పుణ్యము చేసిన తర్వాత కూడ ప్రతిఫలము ఎందుకు లభించదు. ఇందులో స్వచ్ఛమైన వినయము లేకపోవడమే దీనికి ముఖ్య కారణము. కర్మల కొరకు వినయము ఒక ముఖ్యమైన నిబంధన. అందుకే ఇట్లనబడెను. مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ (అల్ బయ్యినహ్-98:6) (అనగా ఆరాధనను అతనికే ప్రత్యేకించ వలెను.) ఈ ప్రత్యేకత దైవ మిత్రులలోనే వుండును.

దైవమిత్రులుగా మారిన వారు ఇహలోకానికి చెందినవారు కాదు. వారి ప్రతి పనిలో ఒక స్వచ్ఛత, అర్హత వుటుంది. కాని ఇహలోక ప్రేమికులు దానములు చేసినను వారు ప్రశంస, పొగడ్తల ను ఆశిస్తారు. ఏదేని పని కొరకు విరాళాలు ఇచ్చినచో పత్రికలలో ప్రశంసలు అందుకోవాలని, ప్రజలు పొగడాలనే ఉద్దేశముతో పనులు చేస్తారు. ఇటువంటి పుణ్యముతో అల్లాహ్ తఆలా సంబంధమేమిటి? చాలా మంది వివాహములు చేసుకుంటారు. అప్పుడు గ్రామానికి మొత్తం విందు ఏర్పాటు చేస్తారు. కాని దైవము కొరకు కాక కేవలం ప్రదర్శన, ప్రశంస కొరకు చేస్తారు. దర్శన నిమిత్తం కాకుండా కేవలం అల్లాహ్ తఆలా కుటుంబమైన ప్రజల ప్రేమ, దైవ ప్రసన్నత కొరకు ఈ పని చేసినచో వారు దైవ మిత్రులై పోయేవారు. ఈ పనులకు అల్లాహ్ తఆలాతో ఎలాంటి సంబంధము లేనందున వారి పనులలో ఎటువంటి పుణ్యము, ఫలములు

ఏర్పడవు.

ఎవడు అల్లాహ్ తఆలా కొరకు అంకితమగునో అల్లాహ్ తఆలా అతని వాడగును. అల్లాహ్ తఆలా ఎవరి చేతిలో మోసపోడు. దర్శనము, మోసముతో అల్లాహ్ తఆలాను దోచుకుంటానని ఎవరైనా భావించినచో ఇది అతని అవివేకము, పిచ్చితనమగును. అతడు స్వయాన మోసపోతున్నాడు. ప్రాపంచిక అలంకరణ, ప్రాపంచిక ప్రేమ సర్వ తప్పిదములకు మూలము. ఇందులో అంధుడైనవాడు మానత్వమును కోల్పోతాడు. నేను ఏమి చేస్తున్నాను, ఏమి చేయవలెనో అతడు అర్థము చేసుకోడు. ఒక వివేకి మరొకని చేతిలో మోసపోనట్లే అల్లాహ్ తఆలా కూడ మరొకరి చేతిలో మోసపోడు. ఇహలోక ప్రేమయే ఇటువంటి దుష్కార్యముల కు మూలం. ముస్లిములను ఇప్పుడు నాశనం చేసిన అన్నిటి కంటే పెద్ద పాపము ఈ ప్రాపంచిక ప్రేమయే. నిద్రకు ఉపక్రమించే, నిద్ర లేచే, కూర్చొంటు, నడుస్తు, విహరిస్తు అనగా ప్రతి క్షణం ఇదే బాధ, దుఃఖములో ప్రజలు చిక్కుకొని వున్నారు. సమాధిలో దింపబడే సమయమును ఏమాత్రం గుర్తుంచుకోవడం లేదు. ఇటువంటి ప్రజలు ఏమాత్రమైనా అల్లాహ్ తఆలాతో భయపడినచో, ధర్మము కొరకు కొంచమైనా బాధ కలిగి వున్నచో చాలా ప్రయోజనము పొందేవారు. సాదీ (ఒక కవి) ఇట్లు పేర్కొనెను.

گر وزیر از خدا ترسیدے

(అనగా మంత్రి కూడ అల్లాహ్‌తో భయపడినచో బాగుండేది.)

ఉద్యోగులు తమ చిన్నపాటి ఉద్యోగము కొరకు ఎంత చురుకుగా, తెలివిగా వుంటారు. కాని నమాజ్ సమయము వచ్చినప్పుడు కొంచెం చల్లని నీటిని చూచి చల్లబడిపోతారు. ఇటువంటి విషయములు ఎందుకు ఏర్పడుతున్నవి? ఎందుకనగా

అల్లాహ్ తఆలా వైభవము మనసులో లేదు. అల్లాహ్ తఆలా వైభవము ఏమాత్రమైనా మనసులో వున్నచో, మరణిస్తారనే ఆలోచన, నమ్మకమున్నచో అలసత్వము, నిర్లక్ష్యమంతా మాయమై పోవును. అందుకే దైవ వైభవమును సదా గుర్తుంచు కోవలెను. అతనితో ఎల్లప్పుడు భయపడుతుండవలెను. అతని పట్టు చాలా ప్రమాదకరంగా వుంటుంది. అతడు విస్మరిస్తాడు, క్షమిస్తాడు. కాని శిక్షించినప్పుడు కఠినంగా శిక్షిస్తాడు. తుదకు అతడు وَلَا يَخَافُ عُقْبٰهَا (అష్షమ్స్-91:16) అనగా అతనిపై ఆధారపడి వున్న కుటుంబ సభ్యుల పరిస్థితి ఏమగునో అల్లాహ్ పట్టించుకోడు. దీనికి విరుద్ధంగా అల్లాహ్ తఆలాతో భయపడుతున్న, అతని వైభవమునకు తమ హృదయములో స్థానమిస్తున్న ప్రజలకు అల్లాహ్ తఆలా గౌరవము ప్రసాదించును, అతడు స్వయంగా వారి కొరకు రక్షణగా నిలుస్తాడు. హదీసులో ఇట్లు గలదు. “مَنْ كَانَ لِلّٰهِ كَانَ اللّٰهُ لَهٗ” అనగా ఎవడు అల్లాహ్ తఆలా కొరకు అంకితమైతాడో అల్లాహ్ తఆలా అతని కొరకు రక్షకుడగును. కాని విచారమేమనగా ఇటు వైపు శ్రద్ధ వహిస్తున్న ప్రజలు, అల్లాహ్ తఆలా వద్దకు చేరాలని ఆశిస్తున్న ప్రజలలోని అధికులు రాత్రికి రాత్రే సాధించాలని భావిస్తున్నారు. ధార్మిక విషయములలో ఎంతటి ఓర్పు, సహనము అవసరమో వారికి తెలియదు. విచిత్రమేమనగా ఏ ప్రాపంచిక పనుల కొరకు వారు రాత్రింబవళ్ళు అహర్నిషలు కృషి చేస్తున్నారో ఆయా పనులు పూర్తి కావడానికి సంవత్సరముల కొద్ది నిరీక్షిస్తారు. ఒక వ్యవసాయదారుడు విత్తనము చల్లిన తర్వాత ఎన్ని రోజుల వరకు ఎదురు చూస్తాడు. కాని ధార్మిక విషయముల కొరకు వచ్చినప్పుడు ఒక్క క్షణంలోనే మహిమ చేసి దైవ మిత్రునిగా మార్చాలని అంటారు. మొదటి రోజే సింహాసనమును అధీష్టించాలని ఆశిస్తారు.

వాస్తవానికి ఇంకా ఈ మార్గములో వారు ఎంలాటి కష్టము, శ్రమను ఎదుర్కోలేదు, ఎటువంటి ఆపదకు గురి కాలేదు.

బాగా గుర్తుంచుకోండి! అల్లాహ్ తఆలా చట్టము, ప్రకృతి ఇలా లేదు. ఇక్కడ ప్రతి ప్రగతి, అభివృద్ధి క్రమేణ జరుగుతుంది. మేము ముస్లిములమని, మేము విశ్వాసులమనే నోటి మాటలతో మాత్రమే అల్లాహ్ తఆలా సంతోషించదు. అందుకే అతడిట్లు ఆదేశించెను. اَحَسِبَ النَّاسُ اَنۡ یُّتۡرَکُوۡۤا اَنۡ یَّقُوۡلُوۡۤا اٰمَنَّا وَہُمۡ لَا یُفۡتَنُوۡنَ (అల్ అన్కబూత్-29:3) అనగా (ఈ కాలము) మానవులు మేము విశ్వసించితిమనుట చాలునని, వారు విడిచి పెట్టబడుదురని, వారు పరీక్షింప బడరని భావించిరా? ఒక్క క్షణంలోనే దైవ మిత్రునిగా మార్చి వేయుట అల్లాహ్ తఆలా పద్ధతికి విరుద్ధమైనది. ఇదే పద్ధతి అయినచో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ మహిమ చేసి తమ ప్రాణ త్యాగమూర్తులైన అనుచరులను దైవ మిత్రులుగా మార్చేవారు. వారిని పరీక్షలో ముంచి వారి ప్రాణాలు త్యాగం చేసే పరిస్థితి రానిచ్చేవారు కాదు. అల్లాహ్ తఆలా కూడ వారి గురించి ఇలా తెలిపేవాడు కాదు.

مِنۡہُمۡ مَّنۡ قَضٰی نَحۡبَہٗ وَمِنۡہُمۡ مَّنۡ یَّنۡتَظِرُ ۫ۖ وَمَا بَدَّلُوۡا تَبۡدِیۡلًا

(అల్ అహ్జాబ్-33:24) అనగా కొందరు తమ అభిప్రాయమును పూర్తి చేసికొనిరి. (యుద్ధము చేయుచు హతమార్చబడిరి). వారిలో నుండి కొందరు ఇప్పటికి వేచి వున్నారు. తమ సంకల్పములో ఎట్టి మార్పు వారు రానివ్వ లేదు.

కష్టములు, శ్రమ లేకుండా ఇహలోకమే లభించనప్పుడు ధర్మమును శ్రమించకుండానే వొట్టి చేతులతో పొందాలని భావించే వ్యక్తి అతి మూర్ఖుడు. ధర్మము సులభమనే విషయము వాస్తవమే. కాని ప్రతి వరము, బహుమానము శ్రమను ఆశించును. వాస్తవానికి

ఇస్లాం అసాధ్యమైనటువంటి శ్రమను తప్పనిసరి చేయలేదు. హిందువులలో చూడండి! వారి జోగులకు, స్వాములకు ఏమేమి చేయవలసి వస్తుంది. ఒక్కో సారి వారి నడుములు విరిగి పోతాయి. ఒకడు గోర్లు పెంచుకుంటాడు. ఇదే విధంగా కొందరు క్రైస్తవులలో సన్యాసులుగా వుంటారు. ఇస్లాం ఈ విషయములను బోధించక అదిట్లు సూచించెను. قَدْ اَفْلَحَ مَنْ زَكّٰىهَا (అష్షమ్స్-91:10) అనగా కనుక దీనిని (ఆత్మను) పరిశుద్ధము చేసిన వాడు తమ ఆశయమును పొందునని (తెలిసి కొనుడు). ప్రతి దురాచారము, పాపము, నేరము, తుచ్ఛ కోరికల నుండి దైవ ప్రీతి కొరకు దూరమైనవాడు, అన్ని రకాల దుష్ట అభిరుచులను వీడి దైవ మార్గములో బాధలను ఎదుర్కొనుటకు ప్రాధాన్యతనిచ్చిన వ్యక్తి అని దీని భావము. అల్లాహ్ తఆలాకు ప్రాధాన్యతనిచ్చి, ప్రాపంచిక కోరికలను వీడిన వ్యక్తి స్వచ్ఛమైన మోక్షము పొందినవాడగును. ☼ మరల ఇట్లనెను. وَقَدْ خَابَ مَنْ دَسّٰىهَا (అష్షమ్స్-91:11) అనగా దానిని (మట్టిలో) పాతిపెట్టిన వాడు అపజయము నొందునని (తెలిసి కొనుడు). భూమి వైపు వంగిన వ్యక్తి అని అర్థము. ఒకే వాక్యములో పవిత్ర ఖుర్ఆన్ బోధనలన్నియు తెలుపబడెను. తద్వారా మానవుడు ఏ విధంగా అల్లాహ్ తఆలా వద్దకు చేరుకోగలడో తెలుస్తుంది. మానవుడు మానవ శక్తులను చెడు పద్ధతిలో వినియోగించుటను వీడనంత వరకు అతడు అల్లాహ్ తఆలా సమీపానికి చేరుకోగలడనే

☼ బదర్ పత్రికలో ఇట్లు గలదు. ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చినవాడు దేవుని ప్రసన్నుడగును. మనసును మట్టితో కలిపి వేయవలెను. అల్లాహ్ తఆలాకు ప్రతి విషయములో ప్రాధాన్యతనివ్వవలెను. ఇదే ధర్మ సారాంశము. దుష్ట మార్గముల న్నిటిని వీడవలెను. అప్పుడే అల్లాహ్ లభించును.

(బదర్ సంపుటి 2 పుట 3 దివి: 9 ఫిబ్రవరి 1906)

విషయము పూర్తిగా నిజమైనది. ప్రాపంచిక మలినముల నుండి బయటపడదలచినచో, అల్లాహ్ తఆలాతో భేటీ కాదలచినచో ఈ తుచ్ఛ కోరికలను వీడుము. లేనిచో

ہم خدا خواہی و ہم دنیائے دوں

ایں خیال است و محال است و جنوں

(అనగా ఏక కాలంలో దైవమును ప్రేమించుట, ప్రపంచమును ప్రేమించుట ఒక ఊహాజనిత, కష్టమైన, మూర్ఖత్వమగును.)

మానవుని స్వభావములో పాపమే లేదు, ఏదియును చెడు వస్తువు కూడ లేదు. కాని దురపయోగము వలన దుష్టత్వము ఏర్పడును. ఉదా॥ దర్శనమునే చూడండి. ఇది కూడ వాస్తవానికి చెడు కాదు. ఒకరు కేవలం అల్లాహ్ తఆలా కొరకు చేసినచో, దాని వలన ఇతరులకు కూడ ఉత్సాహము కలుగవలెనని చేసినచో ఈ దర్శనము కూడ పుణ్యమై పోవును.

దర్శనము రెండు రకాలు. ఒకటి ప్రాపంచికము కొరకు. ఉదా॥ ఒక వ్యక్తి నమాజ్ చదువుచుండగా వెనుక ఒక పెద్ద వ్యక్తి రాగానే అతనిని దృష్టియందుంచుకొని నమాజ్‌ను పొడిగించడం మొదలు పెట్టెను. ఇటువంటి సమయములలో కొందరు వ్యక్తులు ప్రభావితులై చాలా ఉప్పొంగిపోతారు. ఇది కూడ ఒక రకమైన దర్శనమే. ఇది ప్రతి సారి బయటపడదు. కాని ఆకలి వేసినప్పుడు భోజనము చేసినట్లు, దాహము కలుగగా నీళ్ళు త్రాగినట్లు అది తన సమయములో బయటపడును. కాని ఇందుకు భిన్నంగా ఒక వ్యక్తి కేవలం అల్లాహ్ తఆలా కొరకు నమాజ్‌ను చాలా చక్కగా చదివినచో అది దర్శన నిమిత్తం అనబడదు. అది దైవ ప్రసన్నతకు మార్గమనబడును. సారాంశమేమనగా దర్శనము కొరకు కొన్ని

సందర్భములుండును. కాని మానవుడు ఒక పశువు వలె అసందర్భమైన లోపాలను దృష్టియందుంచుకోడు. ఉదా॥ తనను తాను చాలా పవిత్రుడు, సచ్ఛీలునిగా భావిస్తున్న ఒక వ్యక్తి రహదారిలో ఒంటరిగా వెళ్తున్నాడు. దార్లో వజ్రములతో వున్న ఒక సంచిని అతను చూసి, ఎవరు చూడడం లేదు, ఎవరి జోక్యము కనిపించడం లేదని భావిస్తాడు. కాని అప్పుడు అతడు దానిని ముట్టుకోక ఇది మరొకరి వస్తువు అని, పడి వున్న రూపాయలు మరొకరి హక్కు అని భావించి వాటిని తీసుకోకపోయినచో నిజంగానే అతడు పవిత్రుడు, సచ్ఛీలుడని భావించవచ్చును. కాని అతని ప్రకటనలు నోటి మాటలు మాత్రమే అయినచో అతని వాస్తవికము బయట పడును, అతడు ఆ సంచిని తీసుకొనును.

ఇదే విధంగా ఒక వ్యక్తి గురించి అతడు దర్శనము కొరకు పని చేయడని భావించబడినచో దర్శన సమయము వచ్చినప్పుడు అతడు దర్శన నిమిత్తం పని చేయనిచో అతని పవిత్రత నిరూపిత మగును. నేని ఇంతకు ముందు చెప్పినట్లు కొన్ని సందర్భాలలో ఈ అలవాట్లు సత్కార్యములుగా మారిపోవును. ఉదా॥ సామూహిక నమాజ్ చదువుతున్నప్పుడు కూడ ఒక రకమైన దర్శనము వుండును. కాని కేవలం దర్శనమే ఉద్ధేశ్యమైనో ఇది నిస్సందేహంగా దర్శనమగును. కాని దీని ఉద్దేశ్యము అల్లాహ్, అతని ప్రవక్త విధేయత అయినచో ఇదొక గొప్ప దైవ వరమగును. ఇందుకే మస్జిదులలో కూడ నమాజులు చదవండి, గృహములలో కూడ చదవండి. ఇదే విధంగా ఒక చోట ధార్మిక పనుల కొరకు చందాలు ప్రోగు అగుచున్నప్పుడు ప్రజలలో చైతన్యము లేక మౌనముగా వున్నట్లు చూచిన ఒక వ్యక్తి ప్రజలలో చైతన్యము ఏర్పడాలనే ఆలోచనతో అందరి కంటే ముందు చందా ఇచ్చినచో బాహ్యాముగా

ఇది దర్శనమగును. కాని ఇది పుణ్యమునకు కారణమగును. ఇంకా అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు ఆదేశించెను. لَا تَمْشِ فِي الْاَرْضِ مَرَحًا (లుఖ్మాన్-31:19) అనగా భూమిపై గర్వముతో నడవకుము. కాని ఒక వ్యక్తి ఒక యుద్ధములో చాలా గర్వముతో, యదను బయటికి తీసి నడుస్తుండెను. ఈ పనిని అల్లాహ్ తఆలా ఇష్టపడడు. కాని ప్రస్తుత పరిస్థితిలో దీనిని అల్లాహ్ తఆలా ఇష్టపడుననని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరని హదీసులో రుజువైనది.

گر حفظ مراتب نہ کنی زندیقی

సారాంశమేమనగా సమయము, సందర్భమును పాటించనిచో అవిశ్వాసిగా మారే ప్రమాదముండును. ప్రవర్తన ఏదియును చెడు కాదు. కాని దురపయోగమే చెడుగా మార్చి వేయునని నేనింతకు ముందు చెప్పియుంటిని.

హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు కోపము గురించి ఇట్లు అంటుంటారు. ఇస్లాం కంటే ముందు మీరు చాలా కోపగిష్టిగా వుండేవారని ఒకరు వారిని ప్రశ్నించిరి. హజ్రత్ ఉమర్ ఇట్లు సమాధానమిచ్చిరి. కోపము అంతే వున్నది. కాని ఇంతకు ముందు అది అనవసరముగా వచ్చేది, ఇప్పుడు సముచితమైన పద్ధతిలో వస్తుంది. సమయము, సందర్భమును బట్టి మనిషి ప్రతి శక్తిని వినియోగించాలని ఇస్లాం బోధిస్తుంది. మీ శక్తులు నిర్వీర్యం కావాలని మీరు ఎన్నడు ప్రయత్నించకండి. ఆ శక్తుల సరియైన వినియోగమును నేర్చుకోండి. ఒక చెంప దెబ్బ తిని రెండవ చెంప కూడ చూపమనేదే మా బోధన అని వాదిస్తున్న వారి అసత్య, ఊహాజనిత విశ్వాసములు. ఈ చట్టము అప్పుడు నిర్ణిత కాలము, పరిమితి ప్రాంతము కొరకు అయి వుండవచ్చును. శాశ్వతముగా

ఈ చట్టము వుండకూడదు, చెల్లదు కూడ. ఎందుకనగా నలు వైపుల వ్యాపించి వున్న వృక్షము వలె మానవుని స్థితి గలదు. దాని ఒక్క కొమ్మనే పట్టించుకున్నచో దాని ఇతర కొమ్మలు ఎండిపోయి క్రింద పడిపోవును. క్రైస్తవ మత బోధ అయిన దీనిలో గల బలహీనత విధితమే. దీనితో మానవుని శక్తులన్ని ఎలా అభివృద్ధి చెందును. క్షమించుటయే ఒక ఉత్తమ గుణమైనచో ప్రతీకారము అనే శక్తి అతని శక్తులలో ఎందుకు చేర్చబడినది? మరెందుకు ఈ క్షమించు బోధనను పాటించరు? దీనికి భిన్నంగా ఇస్లాం సంపూర్ణ బోధనను ప్రవేశ పెట్టెను. అది మనకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా లభించినది.

وَجَزٰٓؤُا سَيِّئَةٍ سَيِّئَةٌ مِّثْلُهَا ۚ فَمَنْ عَفَا وَاَصْلَحَ فَاَجْرُهٗ عَلَى اللّٰهِ

(అష్షూరా-42:41) అనగా దుష్కార్య ప్రతిఫలము అంతే దుష్కార్యము. ఎవడేని క్షమించి సంస్కరణను దృష్టిలో పెట్టుకొనినచో .......క్షమించినందున సంస్కరణ ఏర్పడినచో లేదా నష్టము వాటిల్లనిచో అతనికి ప్రతి ఫలము నొసంగుట అల్లాహ్ బాధ్యత.

దీనితో స్పష్టముగా తెలియునదేమనగా ప్రతి సందర్భములో తప్పకుండా దుష్టత్వమును ఎదురించకూడదని, ప్రతీకారము తీర్చుకోకూడదని దీని ఉద్ధేశము కాదు. ఆ సందర్భము క్షమించదగినదా, విస్మరించదగినదా లేక శిక్షించదగినదా అని గ్రహించుటయే దైవ అభీష్టము. ఆ సందర్భము శిక్షించదగినదే అయినచో నేరమును బట్టి శిక్షించవలెను. కాని క్షమించదగినదే అయినచో శిక్షించు ఆలోచనను విరమించుకోవలెను.

ఈ బోధనలో ఈ విశిష్టత వుంది. ఎందుకనగా అది ప్రతి కోణమును గుర్తించును. ఇంజీల్‌ను పాటించి ప్రతి దుష్టుణ్ణి, క్రూరుణ్ణి వదిలి పెట్టినచో ప్రపంచములో ఆహాకారము తప్ప మరేమి

మిగలదు. కావున మీరు సదా ఈ విషయమును గుర్తుంచుకొని శక్తులన్ని నిరుపయోగమని భావించకుము. సమయమును బట్టి వినియోగించుటకు దృష్టి సారించండి. ఈ బోధన మానవ శక్తుల చిత్రమును పూర్తిగా చూపించినదని నేను నిశ్చయముగా తెలుపుతున్నాను. క్రైస్తవుల తియ్యని మాటలు విని ప్రభావితులై ఇస్లాం లాంటి వరమును వీడుతున్న ప్రజలపై విచారము. సత్యవంతుడు ప్రతి స్థితిలో ఇతరుల కొరకు తియ్యని వాడు కాలేడు. ఎలాగైతే తల్లి తన బిడ్డకు ఎల్లప్పుడు తినుటకు తియ్యని వస్తువులు ఇవ్వదు. అవసరమొచ్చినప్పుడు చేదుగా వున్న ఔషధము కూడ ఇస్తుంది. అలాగే ఒక సత్యవంతుడు పరిస్థితులను సంస్కరిస్తాడు. ఇదే బోధన ప్రతి స్థితిలో శుభమైనది. నిశ్చయముగా దేవుని ఉనికి సత్యమైనది. మా దేవుణ్ణి క్రైస్తవులు కూడ నమ్ముతారు. మేము విశ్వసిస్తున్న దైవ గుణములన్నిటిని అందరు నమ్మవలసి వస్తుంది. పాద్రి ఫండర్ తమ పుస్తకములో ఒక చోట ఇట్లు వ్రాసెను. క్రైస్తవ సందేశము అందనటువంటి ద్వీప వాసులను ప్రళయ దినమున ఏమి ప్రశ్నించబడును? అనంతరం అతడే ఇట్లు సమాధానము వ్రాసెను. ఏసు క్రీస్తు, వారి శిలువను విశ్వసించితిరా లేదా అని మీరు ప్రశ్నించబడరు. ఇస్లాం సూచించిన గుణములు అనగా భాగస్వామిరహితుడైన ఏకైక దేవుణ్ణి మీరు నమ్ముతారా అని ప్రశ్నించబడును.

ఇస్లాం దేవుడు ఎటువంటి దేవుడనగా అరణ్యములో నివసిస్తున్న వ్యక్తి సైతం సహజంగానే తప్పక విశ్వసించును. ఇస్లామీ దేవుణ్ణి విశ్వసించాలని ప్రతి వ్యక్తి అంతరము, హృదయ కాంతి సాక్ష్యమిస్తుంది. ఇచట ప్రస్తావించబడిన ఇస్లాం వాస్తవమును, స్వచ్ఛమైన బోధనను నేటి ముస్లిములు మరచి పోయారు. ఇదే

విషయమును మరల స్థాపించుట మా కర్తవ్యము. ఇదే ఏకైక గొప్ప ఉద్దేశము కొరకు మేము అవతరించితిమి.

పైన ప్రస్తావించబడిన విషయములే కాక ఇంకా మరికొన్ని బోధన, విశ్వాసపరమైన తప్పిదములు ముస్లిములలో వ్యాపించినవి. వాటిని దూరము చేయుట కూడ మా బాధ్యతే. ఉదా॥ ఏసు క్రీస్తు, వారి తల్లి షైతాన్ స్పర్శతో పవిత్రులని, నవూజుబిల్లాహ్ ఇతరులందరు పవిత్రులు కారని వారి విశ్వాసము. ఇదొక స్పష్టమైన తప్పిదమే కాక అవిశ్వాసమగును. ఇందులో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తీవ్రమైన అవమానము గలదు. వీరిలో కొంతైనా పౌరుషము లేనందున ఇటువంటి విషయములు కల్పించుకొని ఇస్లాంను అవమానమునకు గురి చేయుటకు ప్రయత్నిస్తున్నారు. వీరు ఇస్లాం నుండి చాలా దూరము వెళ్ళి పోయారు. ఈ విషయ వాస్తవికత ఇట్లు గలదు. పుట్టుక రెండు విధాలని పవిత్ర ఖుర్ఆన్ ద్వారా రుజువగుతుంది. ఒకటి పవిత్ర ఆత్మ స్పర్శతో రెండవది షైతాన్ స్పర్శతో. సర్వ సత్కార్యులు, సత్యమూర్తుల సంతానము పవిత్ర ఆత్మ స్పర్శతో పుడుతుంది. పాప ఫలితమైన సంతానము షైతాన్ స్పర్శతో పుడుతుంది. కావున ప్రవక్తలందరు పవిత్ర ఆత్మ స్పర్శతో జన్మించారు. కాని హజ్రత్ ఈసా అలైహిస్సలాంను గురించి నవూజుబిల్లాహ్ వారు అక్రమ సంతానమని, పిండార్ నామము గల ఒక సైనికునితో మరియమ్మ కు అక్రమ సంబంధమున్నదని, షైతాన్ స్పర్శ ఫలితమని యూదులు విమర్శించిరి. అందుకే వారిపై చేయబడిన ఈ విమర్శను తొలగించుటకు వారు పవిత్ర ఆత్మ స్పర్శతో జన్మించారని అల్లాహ్ తఆలా సాక్ష్యమిచ్చెను. కాని మన పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు ఇతర ప్రవక్తల గురించి ఇటువంటి విమర్శ

చేయబడనందున వారి గురించి ఇటువంటి వివరణ ఇవ్వవలసిన అవసరం రాలేదు.

మన ప్రియమైన పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తల్లిదండ్రులు అబ్దుల్లాహ్, ఆమినహ్ మొదటి నుండే గౌరవ, మర్యాదలు, మన్ననలు పొందిరి. కావున ఇటువంటి ఆలోచన, భావము కూడ వారి గురించి ఎవరికి కలుగ లేదు. వాజ్యము మోపబడిన ఒక వ్యక్తి నిర్దోషిత్వము గురించి సాక్ష్యములు అవసరముండును. కాని ఎటువంటి ఆరోపణలు ఎదుర్కొనని వ్యక్తి నిర్దోషిత్వము కొరకు ఎలాంటి సాక్ష్యములు అవసరముండవు.

మరొక పొరపాటు మి'రాజ్ గురించి కూడ ముస్లిములలో పాతుకుపోయినది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కు మి'రాజ్ సత్కారము లభించినదని మా విశ్వాసము. ఇదొక సాధారణ స్వప్నమని కొందరి విశ్వాసము. కాని ఇటువంటి విశ్వాసము తప్పు. ఇదే మానవ శరీరముతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆకాశమునకు చేరుకున్నారని విశ్వసిస్తున్న ప్రజలు సైతం పొరపాటుకు గురైనారు. కావున ఈ విశ్వాసము కూడ తప్పే. యదార్థమైన అసలు విశ్వాసమేమనగా మి'రాజ్ దివ్య స్వప్నములో ఒక కాంతివంతమైన ఉనికికి తోడుగా జరిగినది. అదొక కాంతివంతమైన ఉనికియే. కాని మెలుకలో వుండగా సందర్శించిన దివ్య స్వప్నము, జ్యోతితో కూడినది. ఆ పరిస్థితిని తిలకించిన వారు తప్ప దానిని ఈ ప్రాపంచిక ప్రజలు అర్థము చేసుకోలేరు. ఇలా కానిచో బాహ్యా శరీరముతో, బాహ్యముగా మెలకువలో వున్నప్పుడు ఆకాశమునకు చేరుకోవాలని యూదులు స్వయంగా మహిమను అడిగిరి. దానికి సమాధానంగా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు తెలుపబడెను. قُلْ سُبْحَانَ رَبِّىْ هَلْ كُنْتُ

اِلَّا بَشَرًا رَّسُوْلًا (బనీ ఇస్రాయీల్-16:94) అనగా నీవు (వారితో) ఇట్లనుము నా ప్రభువు ఇట్టి అనవసర విషయములు చేయుటకు పవిత్రుడు. నేను కేవలము మానవ మాత్రుడగు ప్రవక్తను. ఆకాశము పైకి పోలేను.

హదీసుకు పవిత్ర ఖుర్ఆన్ కంటే అధిక ప్రాధాన్యతనిచ్చే మరో తప్పిదము అధిక ముస్లిములలో ఏర్పడినది. వాస్తవానికి ఇది పొరపాటు. పవిత్ర ఖుర్ఆన్‌కు నమ్మకమైన స్థాయి గలదు, కాని హదీసుకు ఊహాజనిత స్థాయి గలదు. నిర్ణయించే స్థాయి హదీస్‌కు లేదు. కాని పవిత్ర ఖుర్ఆన్ దాని గురించి నిర్ణయించ వచ్చును. పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషణ స్థాయి హదీసుకు గలదు. కావున దానిని దాని స్థాయిలోనే పెట్టవలెను. పవిత్ర ఖుర్ఆన్‌కు విరుద్ధముగా లేని, దానికి అనుగుణంగా వున్నటువంటి హదీసును నమ్మవచ్చును. పవిత్ర ఖుర్ఆన్‌కు విరుద్ధముగా వున్నది హదీసు కాదు, ఖండించదగ్గ వాక్యము. పవిత్ర ఖుర్ఆన్‌ను అర్థము చేసుకొనుటకు హదీసు అనివార్యమే. పవిత్ర ఖుర్ఆన్‌లో అవతరించిన దైవ ఆదేశములను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణ రూపంలో చేసి, అనుచరులతో చేయించి చూపించి, ఒక ఆదర్శమును నెలకొల్పారు. ఈ ఆదర్శము లేనిచో ఇస్లాం అర్థమయ్యేదే కాదు. మూలముగా పవిత్ర ఖుర్ఆన్ను నమ్మవలెను. కొందరు సత్యమూర్తులు దివ్య స్వప్నములలో ఇతరులకు తెలియని హదీసులను, లేదా ప్రస్తుత హదీసులను ధృవీకరించు హదీసులను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నేరుగా వింటారు.

అల్లాహ్ తఆలాను ఆగ్రహమునకు గురి చేసే, ఇస్లామీయ పద్ధతులకు విరుద్ధమైన ఇటువంటి అనేక విషయములు వీరిలో

పాతుకుపోయాయి. అందుకే ఇప్పుడు వీరు ఈ తప్పుడు విశ్వాసములను వీడి సన్మార్గమును అవలంభించనంత వరకు అల్లాహ్ తఆలా వీరిని ముస్లిములుగా భావించదు. ఈ తప్పుడు విషయములన్నిటిని దూరము చేసి నిజమైన ఇస్లాంను ప్రపంచములో మరల స్థాపించుటకు అల్లాహ్ తఆలా నన్ను పంపినాడు.

వారికి మనకు మధ్యనున్న భేదమిది. వారిప్పుడు ఇస్లామీయ పద్ధతిలో లేరు. ఎండిపోయి పనికిరాకుండా మారిన తోటతో వీరి స్థితిని పోల్చవచ్చును. వీరి హృదయములు అపవిత్రమైనవి. సత్యము, సన్మార్గమును ఆచరిస్తు ఇస్లాంకు స్వచ్ఛమైన ఉదాహరణగా నిలుచునట్టి ఒక నూతన జాతిని అల్లాహ్ తఆలా సృష్టించదలచెను. సమాప్తం. ☼

(అల్‌హకమ్ దివి:17 ఫిబ్రవరి, 17 మే, 17 జూన్ 1906)

☼ అల్‌హకమ్ సంపుటి 10 నంబర్ 21, దివి:17 జూన్ 1906 పుట 3,4